


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





**10న అనంతపురానికి**
**సీఎం చంద్రబాబు**
**- బహిరంగ సభ ఏర్పాట్లపై మంత్రుల సమీక్ష**

4

# సవ్యంగా సరఫరా

- డిమాండ్ మేరకు రైతులకు ఎరువుల అందజేత
- అందుబాటులో 77 వేల మెట్రిక్ టన్నులు..
- మరో 10 రోజుల్లో రానున్న 41 వేల టన్నులు
- ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో పర్యటించండి
- ఎరువుల విషయంలో రైతులకు భరోసానివ్వండి
- రబీనాటికి వెబ్ ల్యాండ్, ఈ-పంట ఆధారంగా పంపిణీ
- టెలీకాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- హాజరైన కలెక్టర్లు, ఎస్పీలు, వ్యవసాయాధికార్లు



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో ఎరువుల సరఫరా సక్రమంగా జరుగుతోందని.. రైతుల డిమాండ్ మేరకు ఎరువులు అందుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అధికారులు వివరించారు. ఎరువుల లభ్యత, సరఫరా అంశంపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, వ్యవసాయ శాఖ అధికారులతో సీఎం చంద్రబాబు శనివారం టెలీకాన్ఫరెన్స్ తీసుకున్నారు. ఎరువుల సరఫరాపై రైతులనుంచి నేరుగా తాను తెప్పించుకున్న ఫీడ్‌బ్యాక్ ఆధారంగా సీఎం రివ్యూ చేశారు. అధికారులు ఇచ్చే సమాచారంతోపాటు ఆయా జిల్లాలనుంచి తెప్పించుకున్న సమాచారాన్ని పోల్చి ముఖ్యమంత్రి సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్లు ఏయే జిల్లాల్లో ఎంతెంత ఎరువులు అందుబాటులో ఉన్నాయి... డిమాండ్ ఎలా ఉంది? అనే విషయాలను ముఖ్యమంత్రికి వివరించారు.

### డిమాండ్‌కు సరిపడా ఎరువుల లభ్యత

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కలిపి 77,396 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని అధికారులు వివరించారు. రేపు కాకినాడ పోర్టుకు ఒక వెసల్ వస్తోందని... దీనినుంచి 15 వేల మెట్రిక్ టన్నులఎరువులు రాష్ట్రంలో అందుబాటులోఉంటాయని అధికారులు వివరించారు. ఇవి కాకుండా మరో 10 రోజుల్లో 41వేల టన్నుల ఎరువులు రాష్ట్రానికి అదనంగా రానున్నాయని అధికారులు సీఎంకు వివరించారు. అయితే బాపట్ల, కృష్ణా, కడప జిల్లాల్లోని కొన్నిప్రాంతాల్లో ఎరువులకొరత ఉందని... ఈ సమస్యను పరిష్కరించేందుకు ఇతర ప్రాంతాల నుంచి తెప్పిస్తున్నామని అధికారులు వివరించారు. ఈ సమస్య కూడా సత్వరమే పరిష్కరించాలని సీఎం సూచించారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల నుంచి... జిల్లా కలెక్టర్ వరకు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎరువుల సరఫరాను పరిశీలించాలని సీఎం సూచించారు. ఎరువుల లభ్యత గురించి రైతులకు వివరించి వాళ్లు ఎటువంటి ఆందోళన పడకుండా చూడాలన్నారు. అందరికీ ఎరువులు అందుతాయనే భరోసాను రైతులకు కలిగించాలన్నారు. వచ్చే రబీలో వెబ్ ల్యాండ్ -ఈ పంట అనుసంధానంతో రైతుల ఆధార్ ఆధారంగా ఎరువులు సరఫరా చేపట్టాలని అధికారులకు సీఎం సూచించారు. దీనికోసం ఇప్పటి నుంచే సమాయత్తం కావాలన్నారు. ఎవరు ఎంత పంట వేస్తారో ఈ-పంట నమోదు ద్వారా చూసి వారికి అవసరమైన మేరకు ఎరువులు ఇచ్చే మెకానిజం తీసుకురావాలి. దీని కోసం అవసరమైన డేటా అనుసంధానం జరగాలని సీఎం అధికారులను ఆదేశించారు. కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి బాధ్యత తీసుకుని రైతులకు ఎరువుల సరఫరాపై అవగాహన కల్పించడాన్ని ముఖ్యమంత్రి ప్రశంసించారు. అన్ని జిల్లాల్లో ఈ తరహా కార్యక్రమం చేపట్టి... ఎరువుల సరఫరాలో ఉన్న అన్ని అనుమానాలను తొలగించాలని సూచించారు. అధికారులు సత్వర స్పందన, సమన్వయంతోనే స్పందించే ప్రభుత్వంగా ప్రజలు గుర్తిస్తారని అధికారులకు సీఎం తెలిపారు.



# సమాజానికి సంపదనివ్వండి

- అదీ.. సామాజిక సేవలో భాగమే
- మన ఉత్పత్తులు అంతర్జాతీయ బ్రాండ్‌కావాలి
- యువ పారిశ్రామికవేత్తలకు సీఎం చంద్రబాబు పిలుపు

అమరావతి (చైతన్యరథం): పరిశ్రమల ద్వారా సంపద సృష్టించి సమాజానికి సేవలందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు యువ పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు. భారత్‌లోని ఉత్పత్తులు అంతర్జాతీయ ప్రమాణాలతో తయారు చేయడమే లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలని సూచించారు. శనివారం క్యాంపు కార్యాలయంలో ఎంట్రప్రెన్యూర్స్ ఆర్గనైజేషన్‌కు చెందిన యువ పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో వివిధ రంగాల్లో అపారమైన అవకాశాలున్నాయని సీఎం స్పష్టం చేశారు. అగ్రి ప్రాసెసింగ్, పర్యాటకం, డిఫెన్సు, స్పేస్, ఎలక్ట్రానిక్స్, లాజిస్టిక్స్ ఇలా వేర్వేరు రంగాల్లోవున్న అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. విశాఖ-చెన్నై మధ్య నాలుగు లేన్ల రైల్వే లైన్ ప్రాజెక్టుతో ఈ ప్రాంత పరిస్థితి పూర్తిగా మారుతుందన్నారు. సమీప భవిష్యత్తులో అమరావతి-హైదరాబాద్- బెంగుళూరు-చెన్నై అతిపెద్ద కారిడార్‌గా మారుతుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఏపీలో గ్రీన్ ఎనర్జీ ట్రాన్స్‌మిషన్ కారిడార్ ఏర్పాటుకానుందని, అలాగే విశాఖలో గూగుల్ సంస్థ అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోందని సీఎం తెలిపారు. వివిధ రంగాల్లో పరిశ్రమలు ఏర్పాటుకు వీలుగా మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్టు చెప్పారు. ప్రతీ జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లో క్రీడలకు సంబంధించిన మౌలిక సదుపాయాలు, అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. అలాగే పరిశ్రమలకు అవసరమైననైపుణ్యం ఉన్న యువతను తయారు చేసేందుకు విద్యా మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతమున్న 33శాతం పచ్చదనాన్ని 50శాతానికి పెంచేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఆయా దేశాల పేర్లను సూచించేలా పార్కులతో సుందరీకరణ చేపడుతున్నట్టు వెల్లడించారు.

### ఆంధ్రాప్రెన్యూర్స్ పేరు నిలబెట్టండి

యువ పారిశ్రామికవేత్తలు కొత్త రంగాల్లోకి అడుగుపెట్టి సత్తాచాటాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రస్తుతం నడుపుతున్న సంస్థలను మరింత వృద్ధిలోకి తేవాలని.. ఆంధ్రా ప్రెన్యూర్స్ అనే పేరు నిలబెట్టాలని సీఎం పిలుపునిచ్చారు. ప్రభుత్వం రూపొందిస్తున్న పాలసీలను వినియోగించుకుని అంతర్జాతీయస్థాయికి తమ సంస్థలను తీసుకెళ్లాలని సీఎం అన్నారు. ఏ పరిశ్రమకైనా.. వ్యాపారానికైనా విశ్వసనీయతే ముఖ్యమని.. దానిని నిలబెట్టు కొనేందుకు నిరంతరం శ్రమించాలని ముఖ్యమంత్రి అన్నారు. స్వర్ణాంధ్ర విజన్-2047కు అనుగుణంగా రాష్ట్రంలో పారిశ్రామిక ఎకో సిస్టంను కూడా సిద్ధం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో విశాఖ ఎంపీ భరత్‌తో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన యువ పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

**ఖరీఫ్‌లో జగన్ ప్రభుత్వంకన్నా**

## నేడు అదనంగా లక్ష టన్నుల యూరియా సరఫరా

- జగన్ మేనమామ మిక్సింగ్ ప్లాంట్లకు ప్రభుత్వ ఎరువులు అక్రమ తరలింపు
- ఎరువుల కొరతపై 29.08.2022న పీఎం.., సీఎంలకు లోకేష్ లేఖ
- మద్యం కుంభకోణంపై ప్రజాదృష్టి మళ్లించడానికే 9న ధర్నాల పేరుతో వైసీపీ జగన్నాటకాలు
- రైతుబాంధవుడు చంద్రన్న... రైతు ద్రోహి జగన్

2

**సీడాప్ ద్వారా 5 ఏళ్లలో...**

## 50వేల మందికి విదేశీ ఉద్యోగాలు లక్ష్యం



- 20లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రణాళికాబద్ధంగా కృషి
- అంతర్జాతీయ స్థాయి అవకాశాలకు సీడాప్ ద్వారా శిక్షణ
- ఇకపై చదువుతోపాటే విదేశీ భాషల్లో శిక్షణ
- జర్మనీలో ఉద్యోగాలు పొందిన యువతకు మంత్రి లోకేష్ అభినందన

2

**గ్రామీణ యువతకు**

## ఇదో సువర్ణావకాశం

- విదేశాల్లో నర్సింగ్ జాబ్ చేయాలనేది మా కల
- అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సాకారం చేసుకున్నాం
- ఆడపిల్లలకు చదువు ఎందుకు అని అందరూ హేళన చేశారు
- ఇప్పుడు ఫారిన్ వెళ్తుంటే మా తల్లిదండ్రులు చాలా గర్వపడుతున్నారు
- పేద కుటుంబం నుంచి వచ్చి అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగం పొందడం ఆనందంగా ఉంది
- సీడాప్ శిక్షణతో జర్మనీలో నర్సింగ్ ఉద్యోగాలు పొందిన యువత మనోగతం

- వివరాలు 3 లో..

**జీఎస్టీ మార్పులతో**

## మరింత ఆదాయం

- ఏపీ బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్

- వివరాలు 6 లో..

## వైద్యరంగాన్ని భ్రష్టు పట్టించింది జగన్‌రెడ్డే..

- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్

- వివరాలు 5 లో..

# సీడాప్ ద్వారా 5 ఏళ్లలో...

# 50వేల మందికి విదేశీ ఉద్యోగాలు లక్ష్యం

- 20లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రణాళికాబద్ధంగా కృషి
- అంతర్జాతీయ స్థాయి అవకాశాలకు సీడాప్ ద్వారా శిక్షణ
- ఇకపై చదువుతోపాటే విదేశీ భాషల్లో శిక్షణ ఇచ్చేలా చర్యలు
- జర్మనీలో ఉద్యోగాలు పొందిన యువతకు మంత్రి లోకేష్ అభినందన



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీడాప్, ఓంక్యాప్ బలోపేతంపై దృష్టి సారించామని, సీడాప్ ద్వారా రాబోయే అయిదేళ్లలో ఇతర దేశాల్లో 50వేలమందికి ఉద్యోగావకాశాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సొసైటీ ఫర్ ఎంప్లాయ్ మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్(SEEDAP), ఇండో యూరో సింక్రనైజేషన్ అండ్ జర్మన్ హెల్త్‌కేర్ సంయుక్త భాగస్వామ్యంతో అంతర్జాతీయ ప్లేస్‌మెంట్ పథకం (Overseas Placement scheme)–నర్సింగ్ ప్రొఫెషనల్స్ కింద 14మంది నర్సింగ్,హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ కి జర్మనీలోని ప్రముఖ ఆసుపత్రుల్లో ఉద్యోగాలు కల్పిస్తూ కాల్ లెటర్స్ అందాయి. ఈ సందర్భంగా ఉండవల్లి నివాసంలో శనివారం జరిగిన కార్యక్రమం లో జర్మనీలో ఉద్యోగాలు పొందినఅభ్యర్థులను మంత్రి నారా లోకేష్ అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... తొలిబ్యాచ్‌లో సీడాప్ ద్వారా మొత్తం 171 మందికి శిక్షణ ఇవ్వగా, ఇప్పటికే వివిధ విభాగాల్లో 40మంది ఎంపికయ్యారని, 14 మంది త్వరలోనే జర్మనీ వెళుతున్నారన్నారు. మిగిలిన అభ్యర్థులు కూడా వివిధ దశల్లో శిక్షణ పూర్తి చేసుకుంటున్నారు, వారికి త్వరలోనే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన (DDUGKY)– విదేశ్ అనుసంధానం తో గ్రామీణ యువతకు అంతర్జాతీయ ప్లేస్‌మెంట్స్ లక్ష్యంగా సీడాప్ ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు.

### అంతర్జాతీయ అవకాశాలే చంద్రబాబు లక్ష్యం

అంతర్జాతీయస్థాయి ఉద్యోగావకాశాలను ఆంధ్రప్రదేశ్ యువత అందిపుచ్చుకోవాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ముందుచూపుతో ఐటిని ప్రోత్సహించడంవల్ల ఈరోజు విదేశాల్లో పనిచేసే భారత ఐటి ప్రొఫెషనల్స్‌లో 30శాతం తెలుగువారే ఉన్నారు. ఇప్పుడు ఏఐ, ఎంఎల్, క్వాంటమ్ టెక్నాలజీలపై దృష్టిసారించారు. ప్రస్తుతం జర్మనీ వెళుతున్న ప్రతిఒక్కరూ మరో 10మందికి స్ఫూర్తిగా నిలవాలి. విదేశీ ఉద్యోగాల వల్ల మీ కుటుంబాల ఆర్థిక స్థితిగతులు మారిపోతాయి. అంతర్జాతీయ స్థాయి అవకాశాలను మన విద్యార్థులు అందిపుచ్చుకునే విధంగా సీడాప్–ఓంక్యాప్ ద్వారా విదేశీ భాషల్లో శిక్షణ ఇస్తున్నాం. హార్డ్ వర్క్‌కు ప్రత్యామ్నాయం లేదు, పట్టుదల, కమిట్‌మెంట్ తో యువత ముందుకు సాగాలి. చంద్రబాబు సూపర్ – 6 లో ప్రధాన హామీ అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పన. ఈ లక్ష్యాన్ని అధిగమించేందుకు ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగతున్నాం. ఈ నెలలోనే నైపుణ్యం పోర్టల్ ను ప్రారంభించబోతున్నాం. ఇకపై చదువు పూర్తయిన తర్వాత కాకుండా చదువుకునేటప్పుడే జర్మనీ, జపాన్ వంటి విదేశీ భాషల్లో శిక్షణ ఇస్తాం. మన బిడ్డలకు ఇమిగ్రేషన్ ద్వారా మెరుగైన విదేశీ ఉద్యోగాలు కల్పించాలనేది ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం. జర్మనీ, జపాన్‌లో హెల్త్ కేర్, నర్సింగ్ ప్రొఫెషనల్స్‌కు మంచి డిమాండ్ ఉందని మంత్రి లోకేష్ తెలిపారు.

### మహిళా సాధికారత ద్వారా సమాజాభివృద్ధి

ఆర్థిక స్వాతంత్ర్యం ద్వారానే సమాజంలో మార్పు సాధ్యం. విదేశీ ఉద్యోగాల ద్వారా మీ కలలను సాకారం చేసుకొని కుటుంబాలకు గర్వకారణంగా నిలవండి. సమాజాభివృద్ధిలో మహిళా సాధికారత కీలక పాత్ర పోషిస్తుంది. అందుకోసమే స్త్రీశక్తి వంటి పథకాలు, దీపం–2 వంటి పథకాల ద్వారా వారికి చేదోడుగా నిలుస్తున్నాం. మహిళలను గౌరవించేలా కేజీ టూ పీజీ కరిక్యులమ్‌లో మార్పులు తెస్తున్నాం. మహిళలను కించపర్చే సినిమాలను సైతం విడుదల కాకుండా అడ్డుకోవాలన్నదే మా అభిమతం. ప్రస్తుతం నర్సింగ్ విద్యను అభ్యసిస్తూ విదేశాలకు వెళ్లాలనుకునే యువతకు మీరు టార్చ్ బేరర్లుగా నిలవాలి. విదేశీ భాషలకు సంబంధించిన పరీక్ష కేంద్రాలను రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ తెలిపారు. సీడాప్ ద్వారా ఇస్తున్న శిక్షణా కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జర్మనీలో ఉద్యోగాలు సాధించిన నర్సింగ్ విద్యార్థులను లోకేష్ సన్మానించి, వారి వృత్తికి ఉపయోగపడేలా ట్యాబ్స్ అందజేసారు.

### రూ.2.8 లక్షల ఉద్యోగం...కలగా ఉంది

బీఎస్సీ నర్సింగ్ కోర్సు చదివిన తాము స్థానిక ఆసుపత్రుల్లో నెలకు 15వేల నుంచి రూ.20వేల జీతానికి పనిచేసే వాళ్లం.. సీడాప్ ద్వారా శిక్షణ తర్వాత నెలకు రూ.2.8లక్షల శాలరీతో జర్మనీలో ఉద్యోగం లభించడం తమకు కలగా ఉందని జర్మనీలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు భావోద్వేగానికి గురయ్యారు. సీడాప్ ద్వారా శిక్షణ పొంది జర్మనీలో ఉద్యోగాలు సాధించిన 14మంది యువతీయువకులతో మంత్రి లోకేష్ సమావేశమయ్యారు. వీరిలో 9మంది నిరుపేద ఎస్సీలు కాగా, ముగ్గురు బీసీలు ఉన్నారు. విదేశీ ఉద్యోగాలు పొందిన వారు మంత్రి లోకేష్ ఎదుట తమ మనోభావాలను తెలియజేస్తూ... తాము ప్రైవేటు కన్సల్టెన్సీల వద్ద ఇదే ఉద్యోగాల శిక్షణ కోసం సంప్రదిస్తే రూ.8లక్షల వరకు అడిగారు. అంత డబ్బు భరించే స్థోమత మా కుటుంబాలకు లేదు. సీడాప్ ద్వారా ఒక్క రూపాయి తీసుకోకుండా 8నెలలపాటు ఎ1 నుంచి బి2 వరకు జర్మన్ భాషల్లో శిక్షణ ఇచ్చి, ఉద్యోగం వచ్చేలా చేశారు. వివిధ కారణాల వల్ల తొలిప్రయత్నంలో ఫెయిలైన వారికి సైతం మళ్లీ శిక్షణ ఇచ్చి పాసయ్యేలా చేశారు. జర్మనీ వెళ్లాక మా జీవితాలు మారిపోబోతున్నాయి. తమ కలను సాకారం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ చేసిన సహాయాన్ని జీవితంలో మరువబోమని వారు కృతజ్ఞతలు తెలిపారు. దీనికి మంత్రి లోకేష్ స్పందిస్తూ... కూటమి ప్రభుత్వం ద్వారా శిక్షణ పొంది విదేశాల్లో ఉద్యోగాలు పొందిన ఒక్కొక్కరు పదిమంది జర్మనీలో ఉద్యోగాలు సాధించేలా గైడెన్స్‌ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీడాప్ ఛైర్మన్ గునిపాటి దీపక్ రెడ్డి, ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండి గణేష్ కుమార్, స్కిల్ ఇంటర్నేషనల్ యాక్టివిటీస్ సలహాదారు సీతాశర్మ, సీడాప్ సీఈఓ పి.నారాయణ స్వామి, సీడాప్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ కె.శ్యామ్ ప్రసాద్, సీడాప్ స్టేట్ మిషన్ మేనేజర్ ఎల్.ప్రసాద్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

---

## ఖరీఫ్‌లో జగన్ ప్రభుత్వంకన్నా

# నేడు అదనంగా లక్ష టన్నుల యూరియా సరఫరా

- జగన్ మేనమామ మిక్సింగ్ ప్లాంట్లకు ప్రభుత్వ ఎరువులు అక్రమ తరలింపు
- ఎరువుల కొరతపై 29.08.2022న పీఎం.., సీఎంలకు లోకేష్ లేఖ
- మద్యం కుంభకోణంపై ప్రజాదృష్టి మళ్లించడానికే 9న ధర్నాల పేరుతో వైసీపీ జగన్నాటకాలు
- రైతుబాంధవుడు చంద్రన్న... రైతు ద్రోహి జగన్

కూటమి ప్రభుత్వం ఖరీఫ్‌లో పంపిణీ చేసిన మోతాదులో ఎరువులు జగన్ పాలనలో ఎన్నడూ చేయలేదు. జగన్ మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి మిక్సింగ్ ప్లాంట్లకు ప్రభుత్వ ఎరువుల్ని అక్రమంగా తరలించి రైతులకు ద్రోహం చేసిన చరిత్ర జగన్ కుటుంబానిదే.

**ఖరీఫ్‌లో యూరియా సరఫరా (లక్షల మెట్రిక్ టన్నుల్లో)**

| 2021 | 2022 | 2025 |
|---|---|---|
| 5.95 లక్షల టన్నులు | 6 లక్షల టన్నులు | 7 లక్షల టన్నులు |

- 2025 ఆగస్టు 3వ తేదీనాటికే సరఫరా చేసిన యూరియా **5,69,719 మెట్రిక్ టన్నులు**
- 2025 ఆగస్టు 3 తేదీనాటికే ప్రభుత్వ ఆధ్వర్యంలో నిల్వ **94,482 మెట్రిక్ టన్నులు**
- 2025 ఆగస్టు 10వ తేదీనాటికి అదనంగా వస్తున్న యూరియా **40,000 మెట్రిక్ టన్నులు**

***మొత్తం 7 లక్షల మెట్రిక్ టన్నులు***

- 29.08.2022న జగన్‌పాలనలో ఎరువుల కృతిమ కొరత, బ్లాక్ మార్కెట్‌లో డిఏపీ అదనంగా రూ.300లకు అమ్ముకుంటున్న తీరుపై యువనేత లోకేష్ నాటి ప్రధాని, ముఖ్యమంత్రికి లేఖలు రాశారు.
- జగన్ మేనమామ రవీంద్రనాథ్‌రెడ్డి మిక్సింగ్ ప్లాంట్‌కు ప్రభుత్వ ఎరువులు తరలించి రైతుల్ని ముంచిన చరిత్ర రాష్ట్ర ప్రజలు మరచిపోలేదు.
- చంద్రబాబులాగా జగన్ ఏనాడూ ఎరువుల సరఫరాపై శ్రద్ధ పెట్టలేదు. బ్లాక్ మార్కెట్‌పై చర్యలు తీసుకోలేదు.
- జగన్ పాలనలో 42 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే కొన్నారు. నగదు 3 నెలలకుగానీ జమ చేయలేదు. పైగా రూ.1,670 కోట్లు ధాన్యం బకాయిలు పెట్టారు.
- చంద్రబాబు పాలనలో 68 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రూ.18 వేల కోట్లకు పైగా రైతుల ఖాతాల్లో నగదును 24 గంటల్లోనే జమ చేశారు.
- ఐదేళ్లల్లో మామిడి రైతులకు మొండి చేయి చూపిన జగన్. చంద్రబాబు కిలో మామిడికి రూ.4లు సబ్సిడీ ఇచ్చారు. అలాగే ఉల్లిని రూ.1200లకు ప్రభుత్వమే కొనుగోలు చేసింది.అదేవిధంగా మిర్చి, పొగాకుతోపాటు ఇతర పంటలకూ మద్దతు ధరలు కల్పిస్తోంది.
- 2019–24 మధ్య జగన్ ఇచ్చిన ఇన్‌పుట్ సబ్సిడీ రూ.1977 కోట్లు మాత్రమే. 2014–19 మధ్య చంద్రబాబు ప్రభుత్వం రూ.3,750కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చింది.
- చంద్రన్న లక్ష వరకు సున్నా వడ్డీతోపాటు రూ.3లక్షల వరకు పావలా వడ్డీ రుణాలిచ్చారు. జగన్ పాలనలో పావలా వడ్డీ రద్దు చేశారు.
- చంద్రన్న డ్రిప్‌కు 90శాతం సబ్సిడీ ఇవ్వగా.. జగన్ దాన్ని రద్దు చేశాడు.
- జగన్ పాలనలో ల్యాండ్ టైట్లింగ్ యాక్టుపెట్టి రైతుల భూములు కబ్జా చేశారు. పాసు పుస్తకాలపై రాజముద్ర స్థానంలో జగన్ బొమ్మ ముద్రించారు.
- బనకచర్ల.. గోదావరి అనుసంధానంపై కేసీఆర్‌కు జగన్ వంతపాడుతున్నాడు.
- ఇరిగేషన్‌కు 2014–19లో చంద్రన్న రూ.71వేల కోట్లు ఖర్చు చేయగా.. జగన్ 2019–24 మధ్య ఖర్చు చేసింది రూ.30వేల కోట్లు మాత్రమే.
- చంద్రన్న పట్టిసీమను 16నెలల్లో నిర్మించి, రూ.50 వేల కోట్లవిలువైన అదనపు పంటను సృష్టించారు.
- 738 కి.మీ, రూ. 3,800 కోట్లు ఖర్చు చేసి 14 నెలల్లోనే రాయలసీమతోపాటు హంద్రీ–నీవా నీరు కుప్పం చెరువులకు ఇస్తున్నారు.
- జగన్ పాలనలో సొంత జిల్లాలో ఇసుక మాఫియాకు అన్నమయ్య డ్యామ్‌ను గల్లంతు చేసి 42మంది ప్రాణాలు పోగొట్టారు.
- రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదు. రైతు ద్రోహి జగన్.
- రైతు బాంధవుడు చంద్రన్నేననేది ఏ ప్రాజెక్టు, రిజర్వాయర్ చూసినా స్పష్టమౌతుంది.
- కుట్ర పూరిత జగన్ ముఠా ధర్నాల్ని ఎండగడదాం. చంద్రన్నకు అండగా నిలిచి స్వర్ణాంధ్రను సాధించుకుందాం.

- గురజాల మాల్యాద్రి,
చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్



చైతన్యరథం

# గ్రామీణ యువతకు ఇదో సువర్ణావకాశం

- విదేశాల్లో నర్సింగ్ జాబ్ చేయాలనేది మా కల
- అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సాకారం చేసుకున్నాం
- ఆడపిల్లలకు చదువు ఎందుకు అని అందరూ హేళన చేశారు
- ఇప్పుడు ఫారిన్ వెళ్తుంటే మా తల్లిదండ్రులు చాలా గర్వపడుతున్నారు
- పేద కుటుంబం నుంచి వచ్చి అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగం పొందడం ఆనందంగా ఉంది
- సీడాప్ శిక్షణతో జర్మనీలో నర్సింగ్ ఉద్యోగాలు పొందిన యువత మనోగతం



ఉండవల్లి (చైతన్యరథం): విదేశాల్లో నర్సింగ్ జాబ్ చేయాలనేది తమ కల అని, జర్మన్ భాషపై సీడాప్ అందించిన శిక్షణను సద్వినియోగం చేసుకుని తమ కలలను సాకారం చేసుకున్నామని జర్మనీలో నర్సింగ్ ఉద్యోగాలు పొందిన యువత తమ మనోగతాన్ని వెల్లడించారు. ప్రతి ఒక్కరికి, ముఖ్యంగా గ్రామీణ యువతకు ఇదో గోల్డెన్ అవకాశం అని చెప్పారు. ఉండవల్లి నివాసంలో శనివారం జరిగిన కార్యక్రమంలో జర్మనీలో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులను మంత్రి నారా లోకేష్ అభినందించారు. ఈ సందర్భంగా భావోద్వేగానికి గురైన పలువురు యువత కృతజ్ఞతాపూర్వకంగా మాట్లాడారు.

## ప్రతి ఒక్కరికి ఇదో గోల్డెన్ అవకాశం

**- మైలారి వినోదిని (కపాడిపాలెం, నెల్లూరు జిల్లా)**



నేను బీఎస్సీ నర్సింగ్ చదివాను. విజయవాడ భవానీపురంలోని సీడాప్, ఐఈఎస్ (Indo Euro Synchronization) శిక్షణా కేంద్రంలో 8 నెలల పాటు జర్మన్ భాషపై బీ 2 లెవల్ వరకు శిక్షణ అందించారు. మాది దిగువ మధ్యతరగతి కుటుంబం. రూపాయి ఖర్చు లేకుండా మాకు ఉచితంగా శిక్షణ అందించడంతో పాటు ఉచితంగా హాస్టల్ సౌకర్యం, ఆహార వసతి కూడా కల్పించారు. నెలకు రూ.2.70 లక్షల ప్యాకేజీతో జర్మనీలో నర్సింగ్ ఉద్యోగ అవకాశం కల్పించారు. ఇందుకోసం ఆదివారం నేను జర్మనీ వెళ్తున్నాను. నాకు చాలా సంతోషంగా, ఉద్విగ్నంగా ఉంది. ప్రతి ఒక్కరికి ఇదో గోల్డెన్ అవకాశం. సీడాప్, ఐఈఎస్ కార్యక్రమం వల్ల చాలా మంది ప్రేరణ పొందుతారు. నాకు ఈ అవకాశం కల్పించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి, సీడాప్, ఐఈస్ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

## విదేశాల్లో నర్సింగ్ జాబ్ చేయాలనేది నా కల

**- కనికె లోకేష్ (కల్లూరు, కర్నూలు జిల్లా)**



నేను ఎల్వీటీజీ కాలేజీలో బీఎస్సీ నర్సింగ్ చదివాను. కర్నూలు విజయ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిలో నర్సుగా చేశాను. సీడాప్, ఐఈఎస్ ఆధ్వర్యంలో మాకు భవానీపురంలోని SRTP (Retail Training Program) ట్రైనింగ్ సెంటర్‌లో ఏడాది పాటు జర్మన్ భాషపై ఉచిత శిక్షణ అందించారు. ఈ నెల 22వ తేదీన నేను జర్మనీ వెళ్తున్నాను. ఇది మాకో గోల్డెన్ ఆపర్చ్యూనిటీ. విదేశాల్లో నర్సింగ్ జాబ్ చేయాలనేది నా కల. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నా కలను సాకారం చేసుకున్నాను. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని కలవడం చాలా సంతోషంగా ఉంది. మా నాన్న కూడా చాలా సంతోషంగా ఉన్నారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను కొనసాగించి గ్రామీణ యువతకు అవకాశాలు కల్పించాలని కోరుకుంటున్నాను.

## చాలా ఆనందంగా ఉంది

**- దెబ్బె శివరాజు (బోగోలు, కర్నూలు జిల్లా)**



సీడాప్, ఐఈఎస్ సహకారంతో దాదాపు ఏడాది పాటు నేను జర్మన్ భాష నేర్చుకున్నాను. ట్రైనర్ శ్రీనిధి మాకు చాలా మద్దతుగా నిలిచారు. ఈ నెల 22వ తేదీన నర్సింగ్ జాబ్ చేసేందుకు జర్మనీ వెళ్తున్నాను. నాకా చాలా ఎగ్జైట్‌మెంట్‌గా ఉంది. పేద కుటుంబం నుంచి అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగం పొందడం చాలా ఆనందంగా ఉంది. మా తల్లిదండ్రులు ఎంతో కష్టపడి నన్ను చదివించారు. వారికి ఉన్నతమైన జీవితం అందించేందుకు నేను జర్మనీ వెళ్తున్నాను. మంత్రి నారా లోకేష్‌ని కలవడం చాలా ఎగ్జైటింగ్ గా ఉంది. ఈ అవకాశం కల్పించిన మంత్రి లోకేష్‌కి, సీడాప్‌కు కృతజ్ఞతలు. భవిష్యత్ లో నాలాంటి పేద విద్యార్థులు విదేశాల్లో ఉద్యోగాలు పొందేందుకు, వారి ఉన్నతమైన కలలను సాకారం చేసుకునేందుకు మార్గదర్శకంగా ఉంటాను. మన దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు వచ్చేలా కృషిచేస్తాను.

## ఇలాంటి అవకాశం వస్తుందని కలలో కూడా ఊహించలేదు

**- లాం దివ్య (చిన్నఅవుటపల్లి, కృష్ణా జిల్లా)**



శోభనాద్రి సిద్ధార్థ నర్సింగ్ కాలేజీలో 2018-2023 మధ్య బీఎస్సీ నర్సింగ్ చదివాను. పిన్నమనేని ఆసుపత్రిలో ఏడాదిపాటు నర్స్‌గా పనిచేశాను. సీడాప్, నైపుణ్య విభాగం ద్వారా నర్సింగ్ చేసిన వారికి ఉచితంగా జర్మన్ భాషపై శిక్షణ, ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నారని దినపత్రికలో వార్త చూసి భవానీపురంలోని శిక్షణా కేంద్రానికి దరఖాస్తు చేశాను. ఇక్కడ దాదాపు 10 నెలల పాటు ఉచితంగా శిక్షణ అందించారు. శిక్షణా కాలంలో ఉచితంగా వసతి, భోజన సౌకర్యం, పుస్తకాలు అందించారు. ఈ నెల 22వ తేదీన నేను జర్మనీ వెళ్తున్నాను. నాకు నెలకు రూ.2.70 లక్షల ప్యాకేజీతో నర్సింగ్ ఉద్యోగ అవకాశం కల్పించారు. శిక్షణా కేంద్రంలో సిబ్బంది మాకు చాలా మద్దతుగా నిలిచారు. ట్రైనింగ్ కూడా చాలా బాగా జరిగింది. శిక్షణా కాలాన్ని రెండు నెలల వరకు పొడిగించి జర్మన్ భాషపై బీ 2 స్థాయి వరకు మమ్మల్ని సిద్ధం చేశారు. మా నాన్న రైతు. మేం ఐదుగురం అక్కాచెల్లెళ్లం. నేను చివరి అమ్మాయిని. ఆడపిల్లలకు చదువు ఎందుకు అని అందరూ హేళన చేశారు. ఇప్పుడు నేను ఫారిన్ వెళ్తుంటే.. మా నాన్న చాలా గర్వంగా ఫీల్ అవుతున్నారు. ఇలాంటి అవకాశం వస్తుందని కలలో కూడా ఊహించలేదు. నాకు చాలా సంతోషంగా ఉంది. ఇందుకు మంత్రి నారా లోకేష్‌కి, సీడాప్‌కు ధన్యవాదాలు.

# యూరియాపై ఆందోళన వద్దు

- రైతులకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి భరోసా
- నంద్యాల జిల్లాలో పరిస్థితిపై అధికారులతో సమీక్ష
- గత 2 రోజుల్లో 5200 మెట్రిక్ టన్నులు సరఫరా
- వారంలో అందుబాటులోకి మరో 4100 మెట్రిక్ టన్నులు
- బ్లాక్ మార్కెట్, కృత్రిమ కొరత లేకుండా చూడాలని అధికారులకు మంత్రి ఆదేశం

నంద్యాల (చైతన్యరథం): యూరియా విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖల మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. నంద్యాల జిల్లాలో రైతులకు యూరియా సరఫరా అంశంపై వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో శనివారం మంత్రి సమీక్షించారు. యూరియా సరఫరా విషయంలో క్షేత్రస్థాయిలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆధ్వర్యంలో తాజాగా 5200 మెట్రిక్ టన్నుల యూరియాను జిల్లా వ్యాప్తంగా అన్ని మండల్లాలోని రైతు సేవా కేంద్రాలకు పంపిణీ చేశామని, రైతులకు అవసరమైన మేరకు యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. అదే సమయంలో రాబోయే వారం రోజుల్లో మరో 4100 మెట్రిక్ టన్నుల యూరియా



జిల్లాకు వస్తుందన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు. ప్రతి పక్షాలు చేస్తున్న దుష్ప్రచారంతో రైతుల్లో తీవ్రఆందోళన నెలకొందని, వ్యవసాయ శాఖ అధికారులు మరింత సమర్థవంతంగా యూరియా పంపిణీపై దృష్టి పెట్టాలని సూచించారు.. అదే సమయంలో క్షేత్రస్థాయిలో యూరియాకు సంబంధించి బ్లాక్ మార్కెట్‌కు ఆస్కారం లేకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు.. కృత్రిమ కొరత సృష్టించే వారిపై కూడా కఠిన చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. రైతులు సైతం అవసరమైన మేరకే యూరియాను కొనుగోలు చేయాలని, అవసరానికి మించి కొనుగోలు చేస్తే, అది అంతిమంగా కృత్రిమ కొరతకు దారితీయడంతో పాటు, మిగిలిన రైతులు ఇబ్బంది పడే పరిస్థితులు తలెత్తుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులకు అవసరమైన మేరకు యూరియాను అందించేందుకు తగిన ఏర్పాట్లు చేస్తోందన్నారు.. జిల్లా స్థాయిలో కూడా రాబోయే రోజుల్లో రైతులకు ఎంతమేరకు యూరియా అవసరమనే విషయంలో నిర్దిష్ట ప్రణాళికతో తగిన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు మంత్రి సూచించారు.. పరిస్థితిని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకెళ్లి, జిల్లాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన మొత్తంలో యూరియాను సరఫరా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇలాఉంటే గత 2 రోజులుగా యూరియా సరఫరా పెరగడంతో, జిల్లా వ్యాప్తంగా రైతులు సైతం ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# త్వరలోనే ఏపీకి నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా

- సూత్రప్రాయంగా అంగీకరించిన కేంద్రం
- నవంబర్‌లో రాజమహేంద్రవరంలో నంది నాటకోత్సవాలు
- మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి
- పాలకొల్లులో లఘు చిత్రాల పోటీల్లో విజేతలకు పురస్కారాల ప్రదానం




పాలకొల్లు (చైతన్యరథం): త్వరలోనే ఏపీకి నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామాను తీసుకొస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఇందుకు కేంద్రం కూడా సూత్రప్రాయంగా అంగీకరించిందన్నారు. ప్రతిభ కల కళాకారులను కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. సీనియర్ రాజకీయ నాయకులు హరిరామ జోగయ్య నేతృత్వంలో జాతీయ తెలుగు సారస్వత మండల పరిషత్ ఆధ్వర్యంలో పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో జరుగుతున్న 4వ లఘు చిత్రాల పోటీల్లో విజేతలకు మంత్రి కందుల దుర్గేష్ శనివారం అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జీవిత సాఫల్య పురస్కారాన్ని పొందిన డైరెక్టర్ బి.గోపాల్, హాస్యభరిత చిత్రాలు నిర్మించిన దర్శకులు రేలంగి నరసింహారావును, అవార్డులు పొందిన పలువురిని మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. లఘు చిత్ర పోటీలు మంచి ప్రక్రియగా మంత్రి దుర్గేష్ అభివర్ణించారు. సామాజిక దృక్పథంతో తీసిన లఘుచిత్రాలను మంత్రి దుర్గేష్ ప్రశంసించారు. జాతీయ తెలుగు సారస్వత మండల పరిషత్ సృజనాత్మక కలిగిన వారిని ప్రోత్సహించడం గొప్ప విషయం అన్నారు. అలాంటి అవకాశాలను అందిపుచ్చుకొని ఈ రంగంలో ఔత్సాహికులు మరింత మంది రావాల్సిన అవసరం ఉందన్నారు. క్షేత్రస్థాయి ప్రతిభను ఒడిసిపట్టుకొని విశ్వవ్యాప్తం చేయాలన్న నిర్వాహకుల ప్రయత్నానికి సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నాటకానికి చావు లేదని ఉద్ఘాటించారు. కల్చరల్ అసోసియేషన్, కల్చరల్ ఆర్ట్స్ అని ఆంగ్లనామ ధ్యేయాలతో ఉండే పేర్లు కాకుండా స్వచ్ఛమైన తెలుగు పేరుతో ఉండే జాతీయ తెలుగు సారస్వత మండల పరిషత్ పేరు వింటే మనసు పులకరిస్తోందన్నారు. తెలుగు భాషపై మక్కువ ఉన్న వ్యక్తిగా ఈ పేరును పెట్టినందుకు అభినందిస్తున్నానన్నారు. కళలకు కాణాచి రాజమహేంద్రవరం అని చెబుతూ కళారూపాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలను, రాష్ట్ర కళా, సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు.

### త్వరలోనే నంది అవార్డులు

అతి త్వరలోనే నంది అవార్డులు ఇచ్చేందుకు సీఎం చంద్రబాబునాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. నవంబర్‌లో నంది నాటకోత్సవాలను రాజమహేంద్రవరంలో నిర్వహించనున్నామన్నారు. ఇటీవల న్యూఢిల్లీలో కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ని కలిసి నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా బ్రాంచ్‌ను ఏపీకి ఇవ్వాలని కోరానన్నారు. ఇందుకు ఆయన సూత్రప్రాయంగా అంగీకరించినట్లు మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. అతి త్వరలోనే ఏపీకి నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామాను తీసుకొస్తామన్నారు. తద్వారా నాటక రంగంలోని ఔత్సాహిక కళాకరులకు ప్రోత్సాహం లభిస్తుందన్నారు.

### తెలుగు చిత్ర పరిశ్రమ ఏపీకి రావాలి

ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ పెట్టాలన్న హరిరామ జోగయ్య చిరకాల వాంఛను పరిగణలోకి తీసుకొని సాధ్యాసాధ్యాలను పరిశీలించి నెరవేర్చేందుకు కృషి చేస్తామన్నారు. ఇందుకు అవసరమైన ప్రభుత్వ సహకారాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. తెలుగు చిత్ర పరిశ్రమం ఏపీకి రావాల్సిన అవసరాన్ని మంత్రి దుర్గేష్ వివరించారు. తెలుగు సినిమా పరిశ్రమకు వచ్చే ఆదాయంలో 60 శాతం ఏపీ నుండే వెళ్తుందన్నారు. ఎక్కువ శాతం షూటింగ్‌లు ఏపీలోనే జరుగుతున్నాయన్నారు. ఈ క్రమంలోనే ఏపీకి సినిమా పరిశ్రమ తరలిరావాలన్నారు. రాబోయే రోజుల్లో పాలకొల్లు, రాజమహేంద్రవరంలో కళారంగానికి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించుకోవాల్సి ఉందన్నారు. క్షీరపురిగా ఉంటూ పాలకొల్లుగా మారిన ఈ ప్రాంతం నుండి అనేక మంది లబ్ద ప్రతిష్టులు, కళాకారులు వచ్చారని మంత్రి దుర్గేష్ అన్నారు. అద్భుత ప్రకృతి సౌందర్య ప్రాంతంగా ఉన్న గోదావరిలో వేలాదిగా సినిమా షూటింగ్‌లు జరిగాయని తెలిపారు. ఎంతో మంది దర్శకులు గోదావరి పరివాహక ప్రాంతాన్ని తెరమీదికి తీసుకువచ్చి మరింత ప్రాచుర్యం కల్పించడం ఆనందంగా ఉందన్నారు.

### నిత్య కృషీవలుడు నిమ్మల

లఘు చిత్రాల్లో ప్రదర్శించిన కందుకూరి వీరేశలింగం రచించిన తెలుగు తొలి నవల రాజశేఖర చరిత్ర గురించి చెబుతూ ఆయన రాజమహేంద్రవరం వ్యక్తి అని మనవాడు, మావాడు అని పేర్కొన్నారు. రాజశేఖర చరిత్ర వంటి అద్భుత నాటక ప్రక్రియకి బీజం వేసిన వ్యక్తి గనుకే ప్రతి ఏటా ఏప్రిల్ 16న తెలుగు నాటక రంగ దినోత్సవాన్ని ఆయన పేరుతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. అనేక మంది ప్రతిభ గల కళాకారులకు పురస్కారాలు అందిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. కార్యక్రమానికి సభాధ్యక్షులుగా వ్యవహరించిన మంత్రి నిమ్మల రామానాయుడును నిత్య కృషీవలుడు అని మంత్రి దుర్గేష్ అభివర్ణించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో నీటి వనరుల శాఖ అంటే నోటిదురుసు, నోటి వనరులు అనే పరిస్థితి నుండి కచ్చితమైన నిర్మాణాత్మక కార్యక్రమాలు నిర్వహించడంలో నిమ్మల అందెవేసిన చేయిగా పేరు తెచ్చుకున్నారన్నారు.

కార్యక్రమంలో సభాధ్యక్షులుగా రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు, న్యాయ నిర్ణేతలుగా ప్రముఖ దర్శకులు రేలంగి నరసింహారావు, వీరశంకర్, వీఎన్ ఆదిత్య, బీవీఎస్ రవి, సినీ గేయ రచయిత సిరాశ్రీ, ముఖ్య సమన్వయకర్తగా రాజా వన్నెంరెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులుగా డాక్టర్ కేసిరాజు రాంప్రసాద్ వ్యవహరించారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులతో పాటు తుమ్మలపల్లి రామసత్యనారాయణ, రాజేంద్రకుమార్, భవనం చినబాబు, ముత్యాల శ్రీనివాస్, వర్మ, శ్రీనివాస్ సినీ పాటల రచయిత అనంత శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

# 10న అనంతపురానికి సీఎం చంద్రబాబు



- బహిరంగ సభ ఏర్పాట్లపై మంత్రుల సమీక్ష
- సభా వేదిక, హెలిప్యాడ్ ప్రాంతాల పరిశీలన
- పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశం

అనంతపురం(చైతన్యరథం): సూపర్‌సిక్స్.. సూపర్‌హిట్ భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై శనివారం ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, పి.నారాయణ, సవిత, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, కొల్లు రవీంద్ర బృందం అధికారులతో సమీక్షించింది. ఈనెల 10న అనంతపురంలో జీఎంఆర్ ఇంద్రప్రస్థ శ్రీనగర్ కాలనీ వైపు ఉన్న ప్రాంతంలో బహిరంగ సభ జరగనుంది. ఈ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కూడా వస్తున్న నేపథ్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సభకు రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే ప్రజలకు వాహన ఏర్పాట్లు, మంచినీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. సభా వేదిక, హెలిప్యాడ్ ఏర్పాటు చేసే స్థలాలను మంత్రుల బృందం పరిశీలించింది.

### విజయవంతం చేయాలి: అనగాని

అనంతపురంలో సభను విజయవంతం చేయాలని కోరారు. 15 నెలల్లో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాను వివరిస్తూ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమా నికి అద్భుతమైన స్పందన వచ్చిందని తెలిపారు. అనంతపురం ఎప్పు డూ టీడీపీకి, కూటమి ప్రభుత్వానికి అండగా ఉందన్నారు. జిల్లా లోని 14 నియోజకవర్గాలు, రెండు ఎంపీ స్థానాలు కూటమి గెలుచుకుంది..సీఎం చంద్రబాబు కృషితో కియా మోటార్స్ వచ్చిం ది. భవిష్యత్తులో మరిన్ని పరిశ్రమలు రాబోతున్నాయి..రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. మూడున్నర లక్షల మంది సభకు హాజరయ్యేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. మంత్రులు, కమిటీ బృందం అన్ని కార్యక్రమాలను పర్యవేక్షిస్తుందని తెలిపారు.

### మెడికల్ పాలసీపై వైసీపీ దుష్ప్రచారం

ప్రతిపక్ష నేతలు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. పాజిటివ్ ఆలోచనతో ఆరోగ్య బీమా పథకాన్ని తీసుకొచ్చాం. ఆరోగ్య సమ స్యలను దృష్టిలో పెట్టుకుని యూనివర్సల్ బీమా పథకాన్ని తీసుకొ చ్చాం.. 3,400 పైచిలుకు వ్యాధులకు 2 వేల ఆసుపత్రుల లో చికిత్స అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వైసీపీవి ఎప్పుడూ మద్యం పాలసీ, రివర్స్ టెండరింగ్, శాండ్ పాలసీలే.. కూటమి ప్రభుత్వానివి ప్రజాహితం కోరే పాలసీలు. ఆరు గంటల్లో నే అప్రూవల్ వచ్చే మెడికల్ పాలసీ రూపొందించాం. గత ప్రభు త్వం రూ.600 కోట్లతో రుషికొండ ప్యాలెస్ కట్టే బదులు మెడికల్ కాలేజీలు పూర్తి చేయవచ్చు కదా అని హితవుపలికారు. పేద విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా పీపీపీ మోడల్‌లో మెడికల్ కాలేజీలు పూర్తి చేస్తున్నామని వివరించారు. పాజిటివ్ వాతావరణంలో జరుగుతున్న కార్యక్రమాలను వైసీపీ తప్పుదోవ పట్టిస్తూ చిల్లర రాజకీయాలు చేస్తుందని మండిపడ్డారు. టీడీపీ నేతలపై కేసులున్నాయని ప్రచారం చేస్తున్నారు.. ప్రజాహితం కోసం చేసిన పోరాటాలపై పెట్టిన కేసులు అవి..తన మీదా మూడు కక్షపూరిత కేసులు నమోదు చేశారని పేర్కొన్నారు. వైసీపీ దుకాణం మూత పడుతోంది.. వారి పాలన నచ్చకే వైసీపీని ఇంటికి పంపారని అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, హిందూ పురం ఎంపీ బీకే పార్థసారథి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, సింగన మల ఎమ్మెల్యే బండారు శ్రావణి, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, అహుడా ఛైర్మెన్ వరుణ్, రాష్ట్ర నాయకులు కే.రవీంద్ర(నాని), కిలారి రాజేష్, చిలక మధు సూదన్‌రెడ్డి, రాయలసీమ జిల్లాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి పార్టీల ఇన్‌చార్జిలు, నాయకులు పాల్గొన్నారు.

# వైద్యరంగాన్ని భ్రష్టు పట్టించింది జగన్‌రెడ్డే..

- 17 మెడికల్ కళాశాలు తెచ్చారని డప్పులు
- కేవలం ఐదింటినే సగం నిర్మించి వదిలేశాడు
- వైద్య రంగంలో నిధులనూ దోచుకుతిన్నారు
- ఏపీఎంఈఆర్‌సీ యాక్ట్ 2021తో అన్యాయం
- సెల్ఫ్ ఫైనాన్సింగ్, మేనేజ్‌మెంట్ కోటా తెచ్చారు
- 107, 108 జీవోలు తెచ్చింది మీరు కాదా?
- వైద్య విద్యార్థులకు తీరని అన్యాయం చేశాడు
- పులివెందులలోనూ ప్రజలను మోసగించారు
- తప్పులను కప్పిపుచ్చుకునేందుకు విష ప్రచారం
- తప్పులను ఎన్ఎంసీ ఎత్తిచూపింది నిజం కాదా?
- చంద్రబాబు హయాంలోనే 22 మెడికల్ కళాశాలలు
- మరో 10 కొత్తగా స్థాపించేందుకు చర్యలు
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్

మంగళగిరి(చైతన్యరథం): మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మీడియా సమావేశం నిర్వహించారు. జగన్‌రెడ్డి తన ఐదేళ్ల పాలనలో 17 మెడికల్ కాలేజీలు స్థాపించి నట్లు ప్రచారం చేసుకుంటున్నారు..ఆయన హయాంలో కేవలం 5 కాలేజీల (విజయనగరం, మచిలీపట్టణం, ఏలూరు, రాజమం డ్రి, నంద్యాల) నిర్మాణం మాత్రమే ప్రారంభించి అవి కూడా అసంపూర్తిగా వదిలేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో గత జగన్ ప్రభుత్వం అవినీ తి, నిర్లక్ష్యం వల్ల దెబ్బతిన్న వైద్య వ్యవస్థను సంస్కరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో నిరంతరం కృషి చేస్తోందన్నారు. గత ప్రభుత్వం వైద్య రంగాన్ని నిర్వీర్యం చేసిం దని, కరోనా సమయంలో దాని పరిణామాలు ప్రజలు చూశా రని, జగన్ అవినీతి వల్ల వేలాది మంది ప్రాణాలు అకారణంగా కోల్పోయారని ఆరోపించారు. వైద్య రంగ నిధులను దుర్విని యోగం చేసి జగన్ తన ధనదాహాన్ని తీర్చుకున్నాడని మండిప డ్డారు. కూటమి ప్రభుత్వం వైద్య రంగంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ ఆస్పత్రులను మెరుగుపరచడం, మౌలిక వసతులను అభివృద్ధి చేయడం, మెడికల్ కాలేజీలను ప్రజలకు అందుబా టులోకి తీసుకురావడానికి కృషి చేస్తోందన్నారు. గతంలో 14 సంవత్సరాల తన పరిపాలనలో 22 మెడికల్ కళాశాలలు రాష్ట్రంలో ఏర్పాటు చేసిన చరిత్ర చంద్రబాబుదే. ఇప్పుడు కూట మి ప్రభుత్వం పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య మోడల్‌లో 10 కొత్త మెడికల్ కాలేజీలను స్థాపించేందుకు పనిచేస్తోందని తెలిపారు.



## ఈ వైఫల్యాలకు జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలి

గత ప్రభుత్వ హయాంలో రూ.8,480 కోట్లు అంచనాలతో 17 మెడికల్ కాలేజీల నిర్మాణానికి ఖర్చు చేసింది కేవలం రూ.1,451 కోట్లు మాత్రమే. అందులోనూ రూ.975 కోట్లు కేంద్ర ప్రభుత్వ నిధులని వెల్లడించారు. కేంద్రం రూ.975 కోట్లు ఇచ్చినప్పటికీ జగన్‌రెడ్డి సొంత నియోజకవర్గం పులివెందులలో సైతం మెడికల్ కాలేజీ నిర్మాణానికి సంబంధించిన రూ.168 కోట్ల పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. నేషనల్ మెడి కల్ కమిషన్ వారు జగన్‌రెడ్డి హయాంలో మెడికల్ కళాశాలల నిర్మాణాలు, అధ్యాపక నియామకాలలో లోటుపాట్లని తీవ్రంగా ఎత్తి చూపిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. జాతీయ వైద్య మండలి పాడేరు, మార్కాపురం, మదనపల్లి, ఆదోని, పులివెందుల కాలేజీలపై అసంతృప్తి వ్యక్తం చేసిందని, కనీస సౌకర్యాలు, బోధనా సిబ్బంది కొరత వల్ల అడ్మిషన్లను నిరాక రించిందని తెలిపారు. జగన్‌రెడ్డి సొంత నియోజకవర్గం పులివెందులలో కూడా 40% బోధనా సిబ్బంది కొరత ఉందని ఎన్ఎంసీ పేర్కొందన్నారు. మార్కాపురంలో రూ.440 కోట్లలో 19% (రూ.90 కోట్లు), మదనపల్లిలో రూ.446 కోట్లలో 17% (రూ.84.91 కోట్లు), ఆదోనిలో రూ.410 కోట్లలో 17% (రూ.84 కోట్లు) మాత్రమే పూర్తయ్యాయని, ఈ నాలుగు కాలేజీ లకు సంబంధించి రూ.1,464 కోట్ల పనులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. ఈ వైఫల్యాలకు జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఎక్కడ దోపిడీ ఉందో నిరూపించాలి

కూటమి ప్రభుత్వం ఈ అసంపూర్తి పనులను వేగంగా పూర్తి చేస్తూ, పీపీపీ మోడల్‌లో 10 కొత్త కాలేజీలను స్థాపిస్తోందని, ఇవి చారిటబుల్ ట్రస్ట్ లేదా సెక్షన్ 8 కంపెనీల ద్వారా లాభా పేక్ష లేకుండా సేవాభావంతో నిర్వహించబడతాయని స్పష్టం చేశారు. ఇందులో ఎక్కడ దోపిడీ ఉందో జగన్‌రెడ్డి నిరూపించా లని ఆయన డిమాండ్ చేశారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటీ కరించడం లేదని, ఫేజ్-1లో మార్కాపురం, మదనపల్లి, పులి వెందుల, ఆదోని కాలేజీలను త్వరగా పూర్తి చేసి మరిన్ని వైద్య సీట్లు, ఉన్నత సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడానికి పనిచేస్తున్నామన్నారు.

## ఆ జీవోను అనుమతించింది జగన్‌రెడ్డి కాదా?

ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో కూడా "సెల్ఫ్ సస్టైనబుల్ ఫైనాన్సియల్" మోడల్ పేరుతో మేనేజ్‌మెంట్ కోటాను జీవో నెంబర్ 133 ద్వారా అనుమతించింది జగన్‌రెడ్డి కాదా అని ప్రశ్నించారు. జీవో నెంబర్ 107, 108 ద్వారా ప్రభుత్వ వైద్య కళాశాలలలో మేనేజ్‌మెంట్ కోటా సీట్ల సంఖ్య. వాటి ఫీజులను నిర్ధారించింది జగన్ సర్కారే అని దుయ్యబట్టారు. జీఓ నెంబర్ 133, 107, 108 ద్వారా కన్వీనర్ కోటాను తగ్గించి సెల్ఫ్-ఫైనాన్సింగ్ సీట్లకు రూ.12 లక్షలు, ఎన్ఆర్ఐ కోటాకు రూ.20 లక్షల ఫీజులు విధించిందని విమర్శించారు. జగన్ వైద్య రంగా న్ని దుర్వినియోగం చేసి ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని ధ్వజమెత్తారు. చంద్రబాబు నాయకత్వంలో గతం లో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ, ఎయిమ్స్, బర్డ్ ఆస్పత్రి, టాటా క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ స్థాపించబడ్డాయని, కూటమి ప్రభుత్వం ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మద్దతుతో ప్రపంచ స్థాయి సౌకర్యాలతో కాలేజీ లు, ఆస్పత్రులను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. యువతకు ఉన్నత విద్య, పరిశోధన అవకాశాలు, పేదలకు ఉచిత వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని, కూటమి ప్రభుత్వం పార దర్శకంగా, నిజాయితీతో పనిచేస్తోందని స్పష్టం చేశారు.

# సూర్యఘర్‌పై ఆ కథనాలు అవాస్తవం

- ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉంది
- టెండర్‌తో ఏ పనునూ కేటాయించలేదు
- ఏ వెండర్‌కూ ప్రాధాన్యత ఇవ్వలేదు
- ఎల్విన్ ఇండస్ట్రీస్‌కు నిధులు అబద్ధం
- నెడ్‌క్యాప్ ఎండీ వివరణ

అమరావతి(చైతన్యరథం): "సూర్యఘర్‌కి మస్కా మస్కా" శీర్షికతో ఆంధ్రజ్యోతి పత్రికలో శనివారం ప్రచురితమైన ఆధార రహిత కథనాన్ని నెడ్‌క్యాప్ ఎండీ మేనేజింగ్ డైరెక్టర్ ఒక ప్రకటనలో ఖండించారు. వాస్తవాధారం లేకుండా ఆ పత్రికలో వచ్చిన కథనం ప్రభుత్వ ప్రయత్నాలను దెబ్బతీసే విధంగా ఉందన్నారు. భారత ప్రభుత్వం, ఏపీ ప్రభుత్వం పౌరులకు లాభదాయకంగా ఉండే విధంగా సౌర శక్తి పైకప్పు పథకాన్ని (సోలార్ రూఫ్‌టాప్ సిస్టమ్) ప్రోత్సహిస్తున్న కృషిని ఆ కథనం దెబ్బతీస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ఉందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి వాస్తవాలను వివరించారు.

## వాస్తవాలు ఇవే..

1. ప్రధానమంత్రి సూర్యఘర్: ముఫ్త్ బిజ్లీ యోజన- ఇది కొత్తగా ఎంఎన్ఆర్ఈ, భారత ప్రభుత్వం ప్రారంభించిన పథకం. దీని లక్ష్యం గృహ యజమానులు తమ స్వంత విద్యుత్ ఉత్పత్తి చేసుకునేలా ప్రోత్స హించడం. 2026-27 నాటికి దేశవ్యాప్తంగా కోటి సౌర పైకప్పు ప్లాంట్లు ఏర్పాటు చేయడం లక్ష్యం. ఏపీ ప్రభు త్వం ప్రతి అసెంబ్లీ నియో జకవర్గంలో 10వేల సౌర ప్లాంట్లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టు కుంది. ఈ పథకం జాతీయ పోర్టల్ పీఎం సూర్యఘర్ ద్వారా అమలవుతుంది.
2. ఎంఎన్ఆర్ఈ విడుదల చేసిన మార్గ దర్శకాల ప్రకారం ఏదైనా వెండర్ సిస్టమ్ ఇంటిగ్రేటర్ 2.50లక్షల బ్యాంక్ గ్యారంటీ సమర్పిస్తే ఏదైనా డిస్కామ్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని పను లు చేయవచ్చు. పత్రికలో చెప్పినట్లు ఎటువంటి టెండర్ పద్ధతి లేదు.
3. ఎంఎన్ఆర్ఈ జారీ చేసిన ఆపరేషనల్ మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఇన్‌స్టా లేషన్‌కు 1,000ప్రోత్సాహకం సంబం ధిత గ్రామపంచాయతీలు, అర్బన్ లోకల్ బాడీలకు (యూఎల్‌బీలు) నేరుగా ఇవ్వబడుతుంది.
4. ఈ క్రమంలో మెప్మా ద్వారా స్వయం సహాయక సంఘాల ను ఉపయోగించి అవగాహన కల్పించి పైకప్పు సౌర ఉత్పత్తిని గ్రామాలు, పట్టణాల్లో విజయవంతంగా అమలు చేయాలని కోరారు.
5. ఎల్విన్ ఇండస్ట్రీస్, విజయవాడ మెప్మాకు ప్రతిపాదన సమ ర్పించి ఎస్‌హెచ్‌జీల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలనని చెప్పింది. ఏ వెండర్‌కూ ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వలేదు. ఎవరు కావాలన్నా వినియోగదారుల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టవచ్చు.
6. నెడ్‌క్యాప్, మెప్మా అవగాహన కార్యక్రమాలు సమర్థవం తంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కోరింది.
7. ఎంఎన్ఆర్ఈ, జీవోఐ కూడా ఆర్‌టీఎస్ ఇన్‌స్టాలేషన్ల కోసం గ్రామస్థాయి, పట్టణ స్థాయి అవగా హన కార్యక్రమాలకు ఆదేశించింది. డిమాండ్ అగ్రిగేషన్ కోసం డోర్-టు-డోర్ క్యాం పెయిన్లు, బహిరంగ ప్రదర్శనలు మొదలైనవి నిర్వహించాలని సూచించింది.
8. పత్రికలో చెప్పినట్లు టెండర్ ద్వారా ఏ పనులు కేటాయిం చలేదు. ఈ పథకం మార్కెట్ ఆధారంగా జరుగుతుంది. కాబట్టి ఎల్విన్ ఇండస్ట్రీస్‌కి రూ.8,000 కోట్లు కేటాయించారన్న విషయం పూర్తిగా అబద్ధం.
9. నెడ్‌క్యాప్, ఏపీ డిస్కామ్స్ తరపున ఎస్సీ, ఎస్టీ కుటుంబాల కోసం యుటిలిటీ లెడ్ అగ్రిగేషన్(యూఎల్ఏ) స్కీమ్ కింద టెండ ర్లు పిలిపించింది. టెక్నికల్ బిడ్స్ ఓపెన్ చేసిన తర్వాత ఎంఎస్ ఎల్విన్ ఇండస్ట్రీస్ ఆ టెండర్‌లో పాల్గొనలేదు.

దూండి గణేష సేవా సమితి ఆధ్వర్యంలో

# శ్రీకార్యసిద్ధి మహాశక్తి గణపతి నిమజ్జన వేడుకలు

విజయవాడ (చైతన్యరథం): విజయవాడ నగరంలోని సితార సెంటర్‌లో దూండి గణేష సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 72 అడుగుల శ్రీ కార్యసిద్ధి మహాశక్తి గణపతి ప్రాంగణంలో నిమజ్జన వేడుకలు శనివారం అత్యంత ఘనంగా జరిగాయి. లక్షలమంది ప్రజలు దర్శనాలు, వేల మంది మహిళల ప్రత్యేక పూజలు, వేద పండుతులచే ప్రత్యేక హోమాలు, ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర మంత్రులు, తెలంగాణా రాష్ట్రం నుండి కూడా విచ్చేసిన రాజకీయ, వ్యాపార ప్రముఖుల దర్శనాలతో అంగంగ వైభవంగా జరిగిన శ్రీ కార్యసిద్ధి మహాశక్తి గణపతి మహోత్సవ వేడుకలు నిమ్మజ్జన ఉత్సవంతో ముగిసాయి. ఉదయం 11.30 గంటలనుండి మహా కార్య సిద్ధి గణపతి స్వామి వారి మహా అన్నదాన ప్రసాదం వితరణ కార్యక్రమం జరిగింది. విజయవాడ పశ్చిమ నియోజక వర్గం నుండి ఈ కార్యక్రమంలో సుమారుగా 20,000 మంది పాల్గొన్నారు. మహిళా మణుల కొలాటాలు, కేరళ డప్పు కళాకారుల వాయిద్యాలు అలరించాయి. సాయంత్రం 5.30 గంటలకు విజయవాడకు చెందిన శ్రీనాట్య వేద ఆర్ట్స్ అకాడమీ, వేదాంతం పార్థ సారధి బృందం, లతాదేవి బృందం ఆధ్వర్యంలో 60 మంది చిన్న పిల్లలతో నిర్వహించిన భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. అనంతరం సాయంత్రం 6.00 గంటల నుండి దూండి గణపతి స్వామి వారికి పంచామృతాలతో, నవరకాల అభిషేకాలతో, ఫైర్ ఇంజన్ వాటర్లతో, స్ప్రింకర్లతో ఏర్పాటు చేసిన పోటీ శ్రీ కార్యసిద్ధి మహాశక్తి గణపతి వారి నిమజ్జన మహోత్సవం అత్యంత వేడుకగా జరిగింది. కార్యసిద్ధి మహా శక్తి గణపతి ప్రసాదం.. 72 కిలోల బాహుబలి లడ్డూ వేలం పాటలో వైశ్య ప్రముఖులు, వ్యాపార ప్రముఖులు, మార్వాడీ వ్యాపారస్తులు పోటీ పడ్డారు అంతిమంగా ఖమ్మం వాస్తవ్యులు జవ్వాజి వెంకటేశ్వర్లు రూ. 7,20,000లకు వేలంపాటలో లడ్డూ దక్కించు కున్నారు. ఉత్సవం జరిగిన 11 రోజుల పాటు సహకరించిన మునిసిపల్, పోలీసు, రెవిన్యూ, ఎలక్ట్రికల్, తదితర వివిధ శాఖల అధికారులకు, ఉద్యోగులకు, కింది స్థాయి వర్కర్లకు దూండి గణేష్ సేవా సమితి సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. దూండి గణేష్ మహా గణపతి తయారీకి ఉపయోగించిన మట్టినే ప్రసాదం గా పంచిపెట్టే సంప్రదాయం ఈ సంవత్సరం కూడా పాటిస్తున్నారు. ఆదివారం ఉదయం 10 గంటల నుండి మహా మట్టి ప్రసాదాన్ని విశ్వాసించే వారందరకీ ఉచితంగా పంపిణీ చేస్తారు.



ఈ ముగింపు కార్యక్రమంలో ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ దూండి రాకేష్, దూండి గణేష్ సేవా సమితి కమిటీ సభ్యులు దరిశి వెంకట సుబ్బారావు, ఆలపాటి సత్యనారాయ రావు, గద్దం బాల వెంకట రవి కుమార్, పేర్ల వెంకట రవి కుమార్, నంబూరి నాగేశ్వరరావు, కొత్త ముఖతేశ్వరరావు, సమా చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ మార్పులతో మరింత ఆదాయం

- సంస్కరణలను స్వాగతిస్తున్న కూటమి ప్రభుత్వం
- వ్యవసాయ, వ్యాపార, రియల్ ఎస్టేట్ రంగాలకు ఊతం
- పౌల్ట్రీ, పాడి పరిశ్రమల అభివృద్ధికి మరింత ఉపయోగకరం
- ఆర్థిక వ్యవస్థ పుంజుకునేలా నూతన జీఎస్టీ స్లాబులు
- తక్కువ స్లాబ్‌లో నిత్యావసరాలు.. ఆరోగ్య బీమాపై పన్ను తొలగింపు
- పేద, మధ్యతరగతి ప్రజలకు భారీ ఊరట
- ఏపీ బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్



అమరావతి (చైతన్యరథం): జీఎస్టీ స్లాబ్‌ల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలను రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ సంపూర్ణంగా మద్దతు పలుకుతూ ఆహ్వానిస్తున్నాయని ఏపీ బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్, టీడీపీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్ స్పష్టం చేశారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జీఎస్టీ స్లాబ్‌లను నాలుగు నుంచి రెండుకు కుదించటం హర్షణీయమ న్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో దేశ ప్రజలకు దీపావళి పండుగ ముందుగానే వచ్చిందన్నారు. ఈ విధానంతో పన్నులు తగ్గుతాయి. తద్వారా అదనపు ఆదాయం వస్తుంది. ప్రతి కుటుంబానికి, ప్రతి రైతుకి, చిన్నవ్యాపారులకు ఉపశమనం ఇచ్చే ఆర్థిక సంస్కరణ ఇది. ధరలు తగ్గటంతో నిధుల రొటేషన్ పెరుగు తుంది, వ్యాపారస్తులకి వర్కింగ్ కాపిటల్ అవసరాలు తగ్గుతాయి. ద్రవ్యోల్బణం అదుపులో వుంటుంది. ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటుంది. వినియోగాన్ని పెంచి రాష్ట్ర మార్కెట్లో ఉత్సాహాన్ని పెంచుతుంది. జీఎస్టీ మార్పులు రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు పెంచేలా, వ్యాపార వాతావరణాన్ని మెరుగుపరిచేలా, ప్రజల జీవితాలను సులభతరం చేసేలా ఉన్నాయి. జులై, ఆగస్ట్ మాసాల్లో అత్యధిక జీఎస్టీ వసూళ్లు సాధించిన ఆంధ్ర రాష్ట్రానికి, ఈ కొత్త విధానం మరింత ఊతమిచ్చేదిగా వుంది. అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఈ జీఎస్టీ స్లాబులతో చాలా ప్రయోజనకరం కలుగుతుంది. ఒక్కసారిగా ఇంత పెద్ద ఎత్తున పన్నులు తగ్గించడం దేశంలో ఇప్పటిదాకా జరగలేదని విజయ్ కుమార్ తెలిపారు.

## చౌకగా నిత్యావసరాలు

నిత్యావసర వస్తువులు తక్కువ స్లాబ్‌లోకి రావడంతో ధరలు తగ్గి పేద, మధ్యతరగతి ప్రజలకు చౌకగా లభిస్తాయి. రోజువారీగా ఉపయోగించుకునే పన్నీర్, ఇతర వస్తువులపై 5% తగ్గించారు. హెల్త్ ఇన్సూరెన్స్‌పై పన్ను తొలగించారు. పేద, మధ్య తరగతి ప్రజలకు ఇది ఎంతో ప్రయోజనకరం. ఏపీలో కోళ్ల పరిశ్రమ ప్రథమ స్థానంలో ఉంది. కోళ్లకు ఇచ్చే దాణాపై 5% తగ్గింపు వర్తిస్తుంది. పాడి పరిశ్రమకు సంబంధించిన పాల ఉత్పత్తులపై 0% పన్ను ఉంటుంది. ఈ రెండు రంగాల్లో ఏపీకి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. మన రాష్ట్రంలో టెంపుల్ టూరిజం చాలా ఎక్కువ. విశాఖ, తదితర పర్యాటక ప్రాంతాలు.. తిరుమల, విజయవాడ, అన్నవరం, ద్వారకాతిరుమల వంటి పుణ్యక్షేత్రాల్లో ఉండే హెూటళ్లకు జీఎస్టీ కొత్త స్లాబు ద్వారా పన్నులో 7 శాతం తగ్గుదల వర్తిస్తుంది. గతంలో 12 ఉంటే ఇప్పుడు 5 శాతానికి తగ్గించారు. దీంతో పర్యాటక ప్రాంతాల్లో హెూటళ్లకు ఆదరణ పెరిగి, ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం వచ్చే ఆస్కారం ఉంటుంది. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఎకానమీ విమాన ప్రయాణ టికెట్లపై 5% జీఎస్టీ అమలు చేయటం కూడా టూరిజం రంగానికి బాగా ఊతమిస్తుందని విజయ్ కుమార్ వివరించారు.

వ్యవసాయ యంత్రాలు, డ్రిప్ ఇరిగేషన్, ట్రాక్టర్లు, ఇలా వ్యవసాయ పరికరాలు 5% జీఎస్టీలోకి వస్తాయి. దీనివలన రైతు ఖర్చులు తగ్గి ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుంది. ఎంఎస్ఎంఈ, సూక్ష్మ పరిశ్రమల రంగానికి ఈ పన్నుల విధానం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. టీవీలు, ఫ్రిజ్‌లు, ఇతర ఎలక్ట్రానిక్స్ వస్తువులకు సంబంధించి జీఎస్టీని 28 నుంచి 18 శాతానికి తగ్గించారు. కార్లు, బైకులు వంటి ఆటోమొబైల్స్ రంగానికి సంబంధించి 10 శాతం పన్ను తగ్గించారు. చిన్న కార్లు రూ.లక్ష వరకు తగ్గే అవకాశం ఉంది. ఈ పన్నుల తగ్గింపుతో మంచి వ్యాపార వ్యవస్థ ఏర్పాటవుతుంది. ఆర్థిక వినిమయం ఎక్కువై ప్రభుత్వానికి పన్నుల రూపేణా మరింత ఆదాయం వస్తుందని విజయ్ కుమార్ అన్నారు.

నిర్మాణ రంగానికి ఊతమిచ్చేలా కొత్త జీఎస్టీలో సిమెంట్, మార్బుల్, గ్రానైట్ తదితరాలపై పన్నులు తగ్గడం రాష్ట్రంలో నిర్మాణ రంగానికి మేలు చేస్తుంది. గృహ నిర్మాణ ఖర్చులు తగ్గుతాయి. ఇళ్ల నిర్మాణాలు పెరుగుతాయి. రియల్ ఎస్టేట్ చాలా వృద్ధి చెందుతుంది. రిజిస్ట్రేషన్లు పెరుగుతాయి. తద్వారా ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందని విజయ్ కుమార్ తెలిపారు.

## మరింత సంక్షేమం

పెరిగిన ఆదాయాన్ని గత వైసీపీ ప్రభుత్వంలో మాదిరి దోపిడీ చేయకుండా సంక్షేమ పథకాలకు ఉపయోగించుకునే ఆస్కారం ఏర్పడుతుంది. రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణ శైలి మెరుగుపరిచేందుకు సీఎం చంద్రబాబు చేస్తున్న కృషికి ఈ సంస్కరణలు ఎంతగానో ఉపయోగపడనున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. పెన్షన్ రూ.2 వేల నుంచి రూ.4 వేలు చేశాం. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమంది పిల్లలకు తల్లికి వందనం అందజేస్తున్నాం. ఉచిత బస్సు, ఇతర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. సంపద సృష్టిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించి, నేడు ఆచరణలో చేసి చూపిస్తున్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా చంద్రబాబు దూరదృష్టితో ఆలోచించి సంస్కరణలు తీసుకొచ్చారు. సంస్కరణలకు ఆద్యుడు చంద్రబాబు. ఈ దేశ సంపద మరింత పెరిగేందుకు ప్రజలు సంపూర్ణ ఆనందంతో జీవనం సాగించేందుకు జీఎస్టీ సంస్కరణలు దోహదపడతాయని విజయ్ కుమార్ విశ్లేషించారు.

## ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లేలా..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధిస్తున్న టారిఫ్‌లు భయపెట్టేలా ఉన్నా, కేంద్రంలో సమర్థ నాయకత్వం ఉండడంతో దేశ ఆర్థిక వ్యవస్థకు ఢోకా లేకుండా ఉంది. అంతర్జాతీయ ఆర్థిక సంస్థలైన గోల్డ్ మాన్ సాక్స్, ఐఎంఎఫ్, ఇతర సంస్థలు 2038 నాటికి ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద కొనుగోలు ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుందని చెపుతున్నాయి. 2070 నాటికి ప్రపంచ నంబర్ వన్ ఆర్థిక శక్తిగా ఎదిగేందుకు ఈ జీఎస్టీ సంస్కరణలు దోహదపడతాయి. మన దేశం నుంచి వెళ్లే ఎగుమతులపై 50% పన్ను వేయాలని ప్రతిపాదించిన ట్రంప్ ఆదేశాలకు బెదరక, భారత ఆర్థిక వ్యవస్థను మరింత ముందుకు తీసుకెళ్లగలిగేలా కొత్త జీఎస్టీ విధానం ఉంది. దీనిని కూటమి ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ సమర్థిస్తూ, ప్రధాని మోదీని అభినందిస్తున్నాయి. కొత్త జీఎస్టీ స్లాబ్‌లతో తమ ఆదాయం తగ్గుతుందని, ఆ లోటును భర్తీ చేయాలని కొన్ని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు చేస్తున్న వాదనతో ఆంధ్రప్రదేశ్ ఏకీభవించటం లేదు. స్వల్పకాలికం గా చిన్న ఇబ్బందులు ఉండొచ్చేమో గానీ, దీర్ఘకాలికంగా చూస్తే ఈ కొత్త జీఎస్టీ విధానం ఆదాయం పెరగడానికి దోహదపడుతుందని విజయ్ కుమార్ స్పష్టం చేశారు.

# తాడికొండ ఎంపీడీవో భూ కబ్జా

- దివ్యాంగురాలి పేరుతో వైసీపీ నేతల దందా
- అసైన్డ్ భూమి అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్నారు
- ప్రజావినతుల కార్యక్రమంలో బాధితుల ఫిర్యాదు

మంగళగిరి(చైతన్యరథం): బాపట్ల జిల్లా కొరిశపాడు మండలం ప్రాసంగులపాడు గ్రామానికి చెందిన పిన్నిక వెంకటేశ్వర్లు నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు తమ సమస్యపై అర్జీ ఇచ్చారు. గుంటూరు జిల్లా తాడికొండ మండలం లాం గ్రామంలో తన స్థలాన్ని ప్రభుత్వం అధికారి ఎంపీడీవో శ్రీనివాస్ పద్మాకర్ కబ్జా చేసి అక్రమ విద్యుత్ కనెక్షన్ తీసుకుని ఖాళీ చేయడం లేదు. తాడికొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయినా, పంచాయతీ వారు డోర్ నంబర్ రద్దు చేసినా విద్యుత్ శాఖ వారు అతనిపై చర్యలు తీసుకోలేదు. అక్రమ విద్యుత్ కనెక్షన్ తొలగించలేదు. వారిపై చర్యలు తీసుకుని తమ స్థలాన్ని తమకు ఇప్పించాలని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, ఏపీఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ ఎస్.రాజశేఖర్‌కు వినతిపత్రం ఇచ్చారు.

– అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలం కొత్తపెంట గ్రామానికి చెందిన కూండ్రపు వెంకటరావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం.405-5ఏలో వారసత్వ భూమిని కలిగి ఉన్నాం. తమ భూమిని కబ్జా చేయడానికి వైసీపీ నేతలు బందారు గంగునాయుడు, బందారు నాగేశ్వరరావు, చిరికి రావలయ్య, చిరికి అమ్మన్న వేచలపు ఈశ్వరమ్మ కుటుంబసభ్యులు ప్రయత్నిస్తున్నారు. 14-08-2025న దేవరాపల్లి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాం. తమ ఫిర్యాదుకు వ్యతిరేకంగా కబ్జాదారుల కుటుంబంలో దివ్యాంగురాలైన వేచలపు ఈశ్వరమ్మ చేత తప్పుడు ఫిర్యాదు చేయించారు. ఈ తప్పుడు ఫిర్యాదు ఉపసంహరించు కోవాలంటే తమ భూమిని వదులుకోవాలని లేకపోతే స్టేషన్, కోర్టు తిరిగేలా చేస్తామని బెదిరింపులకు పాల్ప డుతున్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

– ఏలూరు జిల్లా చింతలపూడి మండలం చింతకాయల కొత్తగూడెం గ్రామానికి చెందిన కలపాల మరియమ్మ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. రాఘవాపురం రెవెన్యూ గ్రామంలో ఆర్.యస్.నెం. 579/5, 580/2,580/3లలో య.3.30ట్లు అసైన్మెంట్ భూమిని సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నాం. సదరు భూమికి ప్రభుత్వం వారు 20 సంవత్సరాల క్రితం ఎల్.డి. పట్టా మంజూరు చేసియున్నారు. సదరు భూమిపై తమకు చట్టపరమైన హక్కులు ఉన్నాయి. గత ప్రభుత్వంలో తమ భూమిని వైసీపీ పార్టీకి చెందిన శెట్టిపల్లి నారాయణ, అతని భార్య శెట్టిపల్లి కృష్ణకుమారిల పేరుతో అక్రమంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకున్నారు. వీరికి ప్రభుత్వ అసైన్డ్ భూమి 10 ఎకరాలు, జిరాయితీ భూమి 10 ఎకరాలు కలిగిన భూస్వాములు. తమ భూమిని తమ పేరున ఆన్‌లైన్ చేయమని గత ప్రభుత్వంలో అధికారులు చుట్టూ తిరిగినప్పటికి తమ పేరున ఆన్‌లైన్ చేయలేదు. గౌరవ హైకోర్టును ఆశ్రయించాను. హైకోర్టు ఉత్తర్వుల మేరకు అప్పటి ఏలూరు కలెక్టరు మూడు సార్లు నోటీసులు పంపారు. చివరగా జనవరి 2024న నోటీసు పంపారు.. తాము హాజరయ్యాం. కానీ అప్పటి నుంచి ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేవు. తమకు ఎటువంటి న్యాయం జరగలేదు. తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

– గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం శాఖమూరు గ్రామానికి చెందిన ఆరుదల శంకరరావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. నాగమల్లేశ్వరరావు, కంచేటి నవీన్ చౌదరి, మాదల దుర్గా వసంతి తమకు ఒక పొలం చూపించి ఇంకో పొలానికి రిజిస్ట్రేషన్ చేయించారు. రూ.12,00,000 కట్టాను..పొలం రాలేదు..ఫలితంగా డబ్బులు పోయాయి. దీనిపై సత్తెనపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాం. కానీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. సీఐ, కంచేటి నవీన్ ఇద్దరూ కలిసి తమను మోసం చేస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని అభ్యర్థించాడు.

– ప్రకాశం జిల్లా పొన్నలూరు మండలం నాగిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన గుమ్మళ్ల బ్రహ్మయ్య గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం.15/5 లో య.1-12 సెంట్లు విస్తీర్ణం గల భూమి తమ పూర్వీకుల నుంచి వంశపారంపర్యంగా వచ్చింది. కానీ నాగిరెడ్డిపాలెం గ్రామస్తులైన గుమ్మల అంజమ్మ, అనుమల సాంబయ్య, అనుమల కోటేష్, అనుమల సుధ, అనుమ ల సురేష్, శ్రీను, సుజాత, వెంకటేశ్వర్లు అనువారు తనను పొలంలోకి వెళ్లనివ్వకుండా బెదిరిస్తూ పొలం దున్నించటానికి ట్రాక్టర్ వెళితే ఆ డ్రైవర్లను కూడా బెదిరించి వెనక్కు పంపిస్తు న్నారు. ఆర్డీవో, కోర్టు వారు య.1.08 సెంట్లు ఇవ్వమని ఆర్డర్ ఇచ్చారు. 10-01-2025 తమ భూమిలో వాళ్లు చెట్లు కొట్టుకుని వెళుతుండగా ట్రాక్టర్‌కు అడ్డంగా వెళ్లాను. దీంతో తీవ్రంగా కొట్టి దుర్భాషలాడారు. వారిపై చర్యలు తీసుకుని తమ పొలాన్ని తమకు ఇప్పించాలని కోరాడు.

## సీఎం ఆదేశాలతో తురకపాలెంలో యుద్ధప్రాతిపదికన చర్యలు

# ఇంటింటికీ వెళ్లి వైద్య పరీక్షలు



గుంటూరు జిల్లా తురకపాలెంలో అసహజ మరణాలు, కొత్త కేసుల కట్టడిని హెల్త్ ఎమర్జెన్సీగా పరిగణించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో వైద్య అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు. గుంటూరు, తెనాలి, విజయవాడల నుంచి వచ్చిన వైద్య సిబ్బంది 50 బృందాలుగా ఏర్పడి ఇంటింటికి వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. మంగళగిరి ఎయిమ్స్ వైద్యుల బృందం కూడా మృతుల కుటుంబాల వద్దకు వెళ్లి వారి వివరాలు సేకరించారు. గ్రామస్థులు ఆహారం వండుకుని తినడం కానీ, తాగునీటిని వినియోగించడం చేయొద్దని వైద్యాధికారులు సూచించడంతో తాగునీటితో పాటు మూడుపూటలా ఆహారాన్ని ప్రభుత్వమే సరఫరా చేస్తోంది. గ్రామంలో ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు స్థానికులకు ధైర్యం చెప్పారు.

**సీఎం ఆదేశాలతో తురకపాలెంలో యుద్ధప్రాతిపదికన చర్యలు – ఇంటింటికీ వెళ్లి వైద్య పరీక్షలు**

గుంటూరు గ్రామీణ మండలం తురకపాలెంలో రెండు నెలల కాలంలో 20 మంది మరణాలు సంభవించడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. గ్రామంలో హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించి ఇంటింటికి వైద్య పరీక్షలు నిర్వహిస్తోంది. గ్రామంలో మొత్తం 2,517 మంది జనాభా ఉండగా, అందులో పురుషుల సంఖ్య 1,255 మంది కాగా మహిళలు 1,248 మంది ఉన్నట్లు అధికారులు గుర్తించారు. గ్రామంలో మొత్తం 827 కుటుంబాలు ఉండగా అందరికీ రెండు రోజుల్లో పూర్తి పరీక్షలు నిర్వహించాలని, సమగ్ర నివేదిక ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

ఈ నేపథ్యంలో గుంటూరుతో పాటు తెనాలి, విజయవాడ నుంచి వైద్య సిబ్బంది తురకపాలెం చేరుకున్నారు. వీరంతా 50 బృందాలుగా ఏర్పడి ఇంటింటికి తిరుగుతూ ప్రతి ఒక్కరి రక్త నమూనాలను తీసుకుని వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్నారు. గత మూడు, నాలుగు నెలల కాలంలో వారికి వచ్చిన అనారోగ్య సమస్యలపై ఆరా తీస్తూ, ఆ వివరాలను రాష్ట్ర ప్రభుత్వ వైద్యా ఆరోగ్య శాఖ యాప్‌లో నమోదు చేస్తున్నారు.

సెకండరీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ సిరి కూడా తురకపాలెంలో తాజా పరిస్థితుల్ని, గ్రామంలో పారిశుద్ధ్యం తదితర అంశాల్ని పరిశీలించారు. మరోవైపు గ్రామంలో వైద్య శిబిరం ద్వారా బాధితులకు అవసరమైన ఔషధాలు అందిస్తున్నారు. జ్వరాలతో బాధ పడుతున్న వారిని గుంటూరు జీజీహెచ్‌కు తరలించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వార్డుల్లో వైద్యం అందిస్తున్నారు. ప్రస్తుతం మెలాయిడోసిస్ అనుమానిత లక్షణాలతో ఇద్దరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నట్లు వైద్యాధికారులు వెల్లడించారు.

## ప్రజలు కోరినచోట పార్కులు అభివృద్ధి చేస్తాం

**•ఇప్పటికే 30 పార్కుల అభివృద్ధి సుందరీకరణ జరుగుతోంది**
**: ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): కంబాల చెరువుపార్కు అభివృద్ధి, సుందరీకరణ చేశామని చెప్పి నగర ప్రజలందరినీ కంబాల చెరువు పార్కుకు రమ్మనడం సరైన విధానం కాదని, అందుకే నగరంలో ప్రజలు కోరినచోట పార్కులను అభివృద్ధి చేసి సుందర నందనవనంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. శనివారం స్థానిక 2వ వార్డు వెంకట రామయ్యనగర్‌లోని సిటీ పుష్కర మల్టీ పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిరంతర విద్యుత్ సరఫరా కోసం సుమారు రూ.20 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న ట్రాన్స్‌ఫార్మర్ కు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు శంకుస్థాపన చేశారు. అనంతరం 1వ వార్డు నారాయణపురంపురం పార్కులో చేపట్టాల్సిన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిరంతర విద్యుత్ సరఫరా కోసం ఏర్పాటు చేస్తున్న ట్రాన్స్ ఫారం 15 రోజుల్లో పూర్తవుతుందని చెప్పారు.అలాగే నారాయణపురం పార్కు చాలా పెద్దదని దీనిలో పచ్చదనం చాలా బాగా నిర్వహిస్తున్నారని అన్నారు. నగరంలో ఏ అభివృద్ధి అయినా టీడీపీ పాలనలోనే జరిగిందని, ఇదంతా గత పుష్కరాలకు జరిగిన అభివృద్ధి అని, ఇప్పుడు మరలా పుష్కరాలు రాబోతున్నాయని అందుకే స్థానిక ప్రజల కోరిక మేరకు పార్కును అభివృద్ధి చేయడానికి పనులు చేపడుతున్నామని ఆయన వివరించారు. ఈ నగరంలో కంబాలపార్కు మాదిరి ఏదో ఒక పార్కు అభివృద్ధి చేసి నగరంలోని ప్రజలందరినీ అక్కడికే రావాలనడం తమ విధానం కాదని ఆయన అన్నారు. ఆయా ప్రాంతాల ప్రజల కోరిక మేరకు ఇప్పటికే నగరంలోని 30 పార్కులను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని,మరికొన్ని ప్రాంతాల్లో కూడా పార్కులను అభివృద్ధి సుందరీకరణ చేయాలని స్థానిక ప్రజలు అడుగుతున్నారని, వారి అభ్యర్థన మేరకు వాటిని అభివృద్ధి చేయనున్నట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## మహిళల ఆర్థికాభివృద్ధి కోసం నిబద్ధతతో పని చేస్తున్నాం : బొండా ఉమా



విజయవాడ (చైతన్యరథం): "సూర్య ఘర్ పథకం ద్వారా ఇంటికి విద్యుత్ ఉత్పత్తి చేసి, మిగిలినది గ్రిడ్‌కు అమ్మి ఆదాయం పొందవచ్చు – ఇది ప్రతి కుటుంబానికి ఖర్చు తగ్గించి, లాభం పెంచే అవకాశం ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి" అని టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమ వ్యాఖ్యానించారు. నియోజకవర్గంలోని 32వ డివిజన్ అయోధ్య నగర్ లోటస్ సెక్టార్ 2 ఆవర్ జోన్ వద్ద విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 500 మహిళలతో బహిరంగ సభ నిర్వహించి "ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన" పథకంపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ మహిళల పక్షపాతిగా ఉంటుందని, వారి అభివృద్ధికి కృషి చేస్తుందని, తల్లికి వందనం పథకం కింద ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి 15 వేలు ఇస్తూ పిల్లల విద్యకు అండగా నిలిచాం అని, దీని ద్వారా పేద కుటుంబాల పిల్లలు కూడా మంచి విద్యను అభ్యసించే అవకాశం కలుగుతోంది అని, దీపం పథకం క్రింద ప్రతి కుటుంబానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం అని, మహిళా సాధికారత, స్వావలంబనకే తెలుగుదేశం పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని బొండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు.

## యూరియాపై జగన్ రాద్ధాంతం : వర్మ

పిఠాపురం (చైతన్యరథం): వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై తెలుగుదేశం పార్టీ ఏపీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే వత్సవాయి సత్యనారాయణ వర్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుకు కావాల్సినంత యూరియా అందుతున్న జగన్ కావాలని రాద్ధాంతం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాకినాడ జిల్లాకు 23,359 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా.. ఇప్పటికే 19,385 మెట్రిక్ టన్నుల యూరియా సొసైటీల ద్వారా అందిందని వివరించారు. శనివారం పిఠాపురంలో వర్మ మీడియాతో మాట్లాడారు. వైసీపీ హయాంలో ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా యూరియాను అమ్ముకునే వారని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ఎమ్మార్పీ రేటుకే యూరియా అందుతుంటే జగన్‌కు కనిపించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. 2019 నుంచి 2024 వరకు యూరియాను సంపూర్ణంగా రైతులకు అందించని ఘనత వైసీపీదేనని ఆక్షేపించారు. జగన్ హయాంలో ధాన్యం రైతులకు ఏడాది గడిస్తేనే కానీ పైసలు వచ్చేవి కాదని అన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో నెల రోజుల్లోనే అన్నదాతలకు డబ్బులు అందించి రైతు పక్షపాతిగా సీఎం చంద్రబాబు నిలిచారని మాజీ ఎమ్మెల్యే వత్సవాయి సత్యనారాయణ వర్మ పేర్కొన్నారు.

## యూరియా కోసం రైతులు ఆందోళన వద్దు : యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో గన్నవరం నియోజకవర్గంలో వ్యవసాయ అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని యూరియా కోసం రైతుల ఆందోళన చెందవద్దని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలోని ఉంగుటూరు మండలంలో 171.45 మెట్రిక్ టన్నులు, బాపులపాడు మండలంలో 126.45 మెట్రిక్ టన్నులు, గన్నవరం మండలంలో 65.47 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. అందుబాటులో ఉన్న ఎరువులను పారదర్శకంగా రైతులందరికీ పంపిణీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు చెప్పారు. రైతులందరికీ ప్రభుత్వ ధరకే యూరియాను ఇతర ఎరువులను అందిస్తామని ఎక్కడైనా ఎక్కువ ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు అవసరమైన యూరియాను ఆర్. బి. కే లు, అధికారిక ఎరువుల దుకాణాల్లో మాత్రమే కొనుగోలు చేయాలని కొనుగోలు చేసిన ఎరువులకు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రస్తుతం ఉన్న ఎరువులు సరిపోకపోతే అవసరమైనంత మేరకు ఎరువులను తీసుకువచ్చేందుకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టినట్లు యార్లగడ్డ వివరించారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ఎరువుల కొరతను నివారించేందుకు మనరాష్ట్రానికి ఎక్కువ మొత్తంలో కేటాయింపులు చేసేలా కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం మంతనాలు చేస్తున్నట్లు చెప్పారు. ఎరువుల పంపిణీలో అక్రమాలు చోటు చేసుకుంటే తనకు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని ఈ సందర్భంగా యార్లగడ్డ సూచించారు.

**రోగులకు సీఎంఆర్ఎఫ్ కొండంత అండ : యార్లగడ్డ**

పేద రోగుల కు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తుందని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు భరోసా ఇచ్చారు. ఉంగుటూరు మండలం పెద్దవుటపల్లి గ్రామానికి చెందిన పామర్తి శ్రీనివాసరావుకు రూ. 2.50 లక్షలు, ఇదే మండలం పొట్టిపాడు గ్రామానికి చెందిన నిమ్మకూరు శ్రీలక్ష్మికి రూ. 2.50 లక్షలు, బాపులపాడు మండలం రేమల్లె గ్రామానికి చెందిన చల్లగుళ్ల లక్ష్మీ పెరుమాళ్లకు రూ. 2 లక్షలు, గన్నవరం మండలం సూరంపల్లి గ్రామానికి చెందిన గోడెం సాంబశివరావుకు రూ. 2 లక్షలు చొప్పున ఎమ్మెల్యే యార్లగడ్డ సిఫార్సు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కులు మంజూరయ్యాయి. గురువారం రాత్రి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మంజూరైన చెక్కులను రోగుల కుటుంబ సభ్యులకు యార్లగడ్డ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## రాష్ట్రం అన్నివిధాలా ముందుకు సాగాలి

- గణనాథుడ్ని వేడుకున్న గుంటూరు టీడీపీ నాయకులు



గుంటూరు (చైతన్యరథం): నగరంలోని పశ్చిమ నియోజకవర్గంలో మన్నవ మోహనకృష్ణ యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి మహోత్సవాల్లో భాగంగా భారీ స్థాయిలో 15 వేలమందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్, గుంటూరు పశ్చిమ, తూర్పు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు గళ్ళా మాధవి, నసీర్ అహ్మద్, ఏపీఐడీసి ఛైర్మన్ డేగల ప్రభాకర్, డీసీఎంఎస్ ఛైర్మన్ వడ్రణం హరిబాబు, టీడీపీ నాయకులు మన్నెం నాగమల్లేశ్వరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మన్నవ మోహనకృష్ణ భక్తులకు స్వయంగా భోజనం వడ్డించారు. కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నప్పటికీ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్నదానం కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన్‌కృష్ణ వెల్లడించారు. ఆ గణపతి ఆశీస్సులతో కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని, ప్రతి ఇంటిలో ఆనందం నిండాలని మన్నవ మోహనకృష్ణ భగవంతుడ్ని వేడుకున్నట్లు తెలిపారు.

## గుంటూరు ఛానల్ విస్తరణ పనులపై కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సమీక్ష



గుంటూరు (చైతన్యరథం): స్థానిక ప్రజా ప్రతినిధి బి. రామాంజనేయులుతో కలిసి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు ఛానల్ విస్తరణకు సంబంధించిన సమీక్ష సమావేశాన్ని స్థానిక కలెక్టరేట్లోని శంకరం మీటింగ్ మినీ హాల్లో శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ... చాలా సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న పనులను ఆయా సంబంధిత శాఖలను సమన్వయం చేసుకుంటూ రివ్యూ సమావేశం నిర్వహించామని, అందులో గుంటూరు ఛానల్ విస్తరణ పనులపై సమీక్ష నిర్వహించామన్నారు. భూసేకరణకు సంబంధించి ఇటీవలే పబ్లిక్ నోటిఫికేషన్ను జారీ చేయడం జరిగిందని, దానిపై 60 రోజుల్లో అభ్యంతరాలు స్వీకరిస్తామన్నారు. ప్రజలు, స్థానిక ఎమ్మెల్యే, అధికారులు అందరూ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లగలిగితే సమయాన్ని మరింత తగ్గించుకుంటూ పనిచేసే సమయాన్ని పెంచుకోవచ్చునన్నారు. ఛానల్ విస్తరణ అనేది గత టీడీపీ హయాంలోనే కాంట్రాక్టర్కు అప్పగించడం జరిగిందని, ఇప్పుడు కూడా అదే బడ్జెట్లో పనులు చేపట్టాలని కాంట్రాక్టర్లకు సూచించామన్నారు. గుంటూరు ఛానల్, నల్లమండ డ్రైన్ పనులు కూడా చేపట్టాలని, ఈ రెండిటికీ కూడా అంచనాలు సిద్ధం చేయించే అవకాశాన్ని బట్టి రాబోయే ఆర్థిక ఏడాదిలోపు రాష్ట్ర బడ్జెట్లో మంజూరు చేయించుకునే ప్రయత్నం చేస్తామన్నారు. భూ సేకరణకు సంబంధించిన సాంకేతిక సమస్యలను ఎమ్మెల్యే రామాంజనేయులు పరిష్కరించాలని కేంద్రమంత్రి పెమ్మసాని కోరారు.

ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ... రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నమ్మిన నాయకుడు మా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆయన నాయకత్వంలో మేము గుంటూరు జిల్లా అభివృద్ధి ప్రణాళికలు రచిస్తున్నామని అన్నారు. గుంటూరు ఛానల్ విస్తరణ, భూసేకరణ పనులకు సంబంధించి అనేక చర్యలు తీసుకుంటున్నామని, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, అలాగే ముఖ్యమంత్రి నేతృత్వంలో ఛానల్ విస్తరణ సంబంధించిన పనులు వేగవంతం చేయిస్తామన్నారు.

## చంద్రబాబు అనంత పర్యటనను విజయవంతం చేయండి శ్రేణులకు దేవినేని ఉమా పిలుపు



రాయదుర్గం /విజయవాడ (చైతన్యరథం): అనంతపురం జిల్లా రాయదుర్గం ఆర్అండ్బి అతిథి గృహంలో శనివారం సాయంత్రం రాజకీయ పరిణామాల మధ్య కీలక భేటీ చోటుచేసుకుంది. టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుని రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాబోయే సెప్టెంబర్ 10న అనంతపురంలో జరగనున్న "సూపర్ సిక్స్ – సూపర్ హిట్ సభ"పై విస్తృతంగా చర్చ జరిగింది. సభ విజయవంతం కావడానికి పార్టీ శ్రేణులు చేయాల్సిన ఏర్పాట్లు, ప్రజల్లో ఉత్సాహాన్ని రేకెత్తించే కార్యక్రమాల నిర్వహణ, సమన్వయం వంటి అంశాలపై లోతైన చర్చ సాగినట్లు సమాచారం. భేటీలో రాష్ట్ర రైతు మిషన్ చైర్మన్ మార్రెడ్డి శ్రీనివాస్రెడ్డి, స్థానిక నాయకులు కూడా పాల్గొన్నారు. సభకు విస్తృత స్థాయిలో ప్రజలను ఆకర్షించేందుకు ప్రతి గ్రామం, ప్రతి మండలంలోనూ పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని నేతలు సూచించారు. టీడీపీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సభ అనంతపురం రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపనుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా, రాయదుర్గం ప్రాంతం నుండి విస్తృత స్థాయిలో ప్రజల హాజరుతో సభను విజయవంతం చేసి, పార్టీ శక్తి ప్రదర్శనగా నిలపాలని నేతలు ఆకాంక్షించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు



వేమూరు (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి భట్టిప్రోలు మండలం భట్టిప్రోలు గ్రామానికి చెందిన నలుగురు, అద్దేపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు, ఐలవరం గ్రామానికి చెందిన ఇద్దరు, పల్లెకోన గ్రామానికి చెందిన ఇద్దరు, కోనేటిపురం, గుత్తావారిపాలెం గ్రామాలకు చెందిన నలుగురు అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నారు. చికిత్స కోసం ఖర్చు చేసిన బిల్లులను నియోజకవర్గ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఇటీవల సీఎంఆర్ఎఫ్ కోసం ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపించారు. అనంతరం సీఎం కార్యాలయం నుంచి వచ్చిన సీఎంఆర్ఎఫ్ చెక్కులు రూ.4.90లక్షలను శనివారం ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు లబ్ధిదారులకు అందించారు. పేదవాడికి సైతం మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతోనే పెద్దఎత్తున సీఎంఆర్ఎఫ్ చెక్కులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విడుదల చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు.

## రాష్ట్రాన్ని విద్యాంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దటమే మంత్రి నారా లోకేష్ లక్ష్యం

- ఆధునీకరించిన బి.ఎస్.ఆర్.కె మున్సిపల్ హైస్కూల్ ప్రారంభోత్సవం
- రెండు కోట్ల పది లక్షల రూపాయలతో రెండో అంతస్తు నిర్మాణం
- ఉపాధ్యాయులను సత్కరించిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రాన్ని విద్యాంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దటమే లక్ష్యంగా విద్య ఐటీ శాఖల మంత్రి నారాలోకేష్ కృషి చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచి నో అడ్మిషన్ బోర్డులు పెట్టే విధంగా పాఠశాల విద్య వ్యవస్థలో వినూత్న మార్పులకు మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడ తూర్పు నియోజకవర్గం 8వ డివిజన్, జమ్మిచెట్టు సెంటర్ దగ్గర ఆధునీకరించిన బి.ఎస్.ఆర్.కె మున్సిపల్ హైస్కూల్ తరగతి గదుల ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం జరిగింది. నూతనంగా ఏర్పాటు చేసిన రెండో అంతస్తులోని తరగతి గదులను ఎంపీ కేశినేని శివనాథ్ శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణితో కలసి ప్రారంభించి తరగతి గదులను పరిశీలించారు. అలాగే ఎంపీ కేశినేని శివనాథ్ ఈ పాఠశాలలో కేశినేని ఫౌండేషన్ ద్వారా తన సొంత నిధులతో ఏర్పాటు చేయించిన లాంగ్ జంప్ పిట్ ను పరిశీలించారు. అలాగే టీచర్స్ డే సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయులను ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా శాలువాతో సన్మానించి జ్ఞాపికలు బహుకరించారు.

ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... కార్పొరేషన్ ద్వారా అలాగే దాతల సహకారంతో రెండు కోట్ల 10లక్షల మేర నిధులతో రెండో అంతస్థు నిర్మాణం చేయడంతో పాటు, 14 తరగతి గదులు అదనంగా నిర్మించటం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన టీచర్స్ డే వేడుకల్లో ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని ఇందుకు దాతలు కూడా సహకరించాలని చెప్పారు.

అనంతరం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ... విజయవాడ నగరంలో మొఘల్ రాజపురం జమ్మిచెట్టు వద్ద వున్న బి.ఎస్.ఆర్.కె స్కూల్కు మంచి పేరు ఉందని పేర్కొన్నారు. 2014లో చంద్రబాబు పిలుపు మేరకు అమ్మ అసోసియేషన్ ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధికి సహకరించారని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో చదువుకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు నాణ్యమైన విద్య అందుకునేందుకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.

కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి మాట్లాడుతూ... ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్కు ధన్యవాదాలు తెలిపారు. పాఠశాలకు అవసరమైన రంగులు త్వరలో వేయిస్తామన్నారు. ఈ స్కూల్ అభివృద్ధికి అమ్మ అసోసియేషన్ ముందు నుంచి సహాయ సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఈ పాఠశాలను అత్యాధునికంగా తీర్చిదిద్దేందుకు ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ల సహకారంతో కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టార్ శ్రీనివాస్, 8వ డివిజన్ ప్రెసిడెంట్ కొత్తపల్లి రమేష్, సెక్రటరీ నారు రామారావు, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, మోడరన్ అకాడమీ ఫౌండర్ సుంకర పాపారావు, అమ్మ అసోసియేషన్ ప్రెసిడెంట్ సతీష్, మాజీ ప్రెసిడెంట్ యార్లగడ్డ సుబ్బారావు, మాజీ కార్పొరేటర్ దోమకొండ జ్యోతి, టిడిపి మహిళ నాయకురాలు అరుణ, దయాల శిరీష గాంధీ, జ్యోతి, టీడీపీ నాయకులు చలసాని రమణ, యెర్నేని వేదవ్యాస్, మల్లెల రామకృష్ణ, గద్దె రంగరావు, శివయ్య, గెద్దం హరితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం.ఆర్.ఎఫ్ చెక్కుల్ని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు శనివారం తన నివాసంలో లబ్ధిదారులకు అందజేశారు. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ, వైద్యసేవల కోసం తగినంత ఆర్థిక సహాయం అందించాలని పలువురు తమ సమస్యలను ప్రభుత్వానికి తెలియచేశారు. వారి వినతులు పరిశీలించిన ప్రభుత్వం తాజాగా వారికి ఆర్థిక సహాయం అందిస్తూ చెక్కులు మంజూరుచేసింది. 45 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 24.76లక్షల విలువైన చెక్కుల్ని ప్రత్తిపాటి స్వయంగా అనారోగ్య బాధితులకు, వారి కుటుంబసభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, రూరల్ మండలం అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు తుపాకుల అప్పారావు, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ హోదాలలో నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## గుంటూరు పశ్చిమలో సూపర్ సిక్స్ సన్నాహక సమావేశం



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమలో "సూపర్ సిక్స్ – సూపర్ హిట్ – స్త్రీ శక్తి" సభకు సన్నాహక సమావేశం, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే గళ్ళా మాధవి అధ్యక్షతన జరిగింది. సెప్టెంబర్ 8 (సోమవారం) రోజున సాయంత్రం 4 గంటలకు ఏటుకూరు రోడ్డులోని వివాహ కన్వెన్షన్ హాల్లో నిర్వహించబోయే "సూపర్ సిక్స్ – సూపర్ హిట్ – స్త్రీ శక్తి" సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... "సూపర్ సిక్స్" హామీలైన ఉచిత బస్సు ప్రయాణాన్ని అందించే "స్త్రీ శక్తి" పథకం సరికొత్త స్థాయిలో ప్రజల్లో ప్రశంసలు పొందుతుందని, ఈ పథకం ఆగస్ట్ 15న ప్రారంభమైనప్పటి నుంచి మహిళల్లో భరోసా, స్వావలంబన, నింపుకుందన్నారు. "సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్ అయ్యాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఎన్డీయే కూటమి పరిపాలనలో మహిళా సాధికారత ప్రాముఖ్యాన్ని మరింత పెంచడం, స్త్రీ శక్తితో సహ ప్రజా శక్తిని కూడా కలిసి గుంటూరు పశ్చిమ అభివృద్ధికి ముందుకు తీసుకెళ్దామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

## అనంత సభకు లక్ష మంది కదిలి రావాలి : మంత్రి కొల్లు

మచిలీపట్నం (చైతన్యరథం): అనంతపురం అర్బన్లోని ప్రతి ఇంటికీ వెళ్లండి.. ఆడపడుచులకు బొట్టుపెట్టి, సూపర్హిట్ సభకు ఆహ్వానించండి. అనంతపురం అర్బన్ నియోజకవర్గం నుంచే లక్ష మంది కదిలి రావాలి' అంటూ మంత్రి కొల్లు రవీంద్ర టీడీపీ శ్రేణులకు సూచించారు. నగరంలోని మారుతీనగర్ సాయిబాబా గుడి కళ్యాణమండపంలో టీడీపీ నాయకులతో సమావేశం నిర్వహించారు.

# ఘనంగా స్త్రీశక్తి విజయోత్సవసభ

## పాల్గొన్న తంబళ్లపల్లె టీడీపీ ఇన్చార్జి దాసరిపల్లి దంపతులు, కూటమి శ్రేణులు



తంబళ్లపల్లె, (చైతన్యరథం): ఘనంగా నిర్వహించిన స్త్రీ శక్తి విజయోత్సవ వేడుకలలో తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి, సతీమణి శ్రీమతి కల్పనా రెడపాల్గొన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గం ములకలచెరువు మండలం ములకలచెరువు టౌన్ మార్కెట్ యార్డ్‌లో సూపర్ సిక్స్ - సూపర్ హిట్ స్త్రీ శక్తి విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ప్రసంగిస్తూ ఇప్పటివరకు తంబళ్లపల్లి నియోజకవర్గంలో ఎన్నడు లేని విధంగా కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. నియోజకవర్గంలోని ఎన్నో గ్రామాల్లో తాగునీటి సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. ఎంతో కాలం నుండి ప్రజలు ప్రయాణించడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామాల్లో రోడ్లు వేశామన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామన్నారు. మహిళా మూర్తుల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశామన్నారు. ఉచిత బస్సు సౌకర్యం కూడా కల్పించి ఎంతో మేలు చేసిన ప్రభుత్వంగా పేరు తెచ్చుకున్నామన్నారు. నియోజకవర్గ రైతు సోదరులు ఎంతో కాలంగా నీటి కొరత సమస్యను తీర్చడానికి కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం హంద్రీనీవా కాలువను పూర్తి చేసి ప్రారంభించి రైతు సోదరులకు వారి పంట పొలాలకు నీటి కొరత సమస్యను తీర్చామన్నారు. అంతేకాకుండా మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసుకొని విజయవంతంగా ఈ కార్యక్రమం జరుపుకోవడం ఎంతో గర్వకారణంగా ఉందని తెలియజేశారు. భవిష్యత్తులో కూడా మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలకు చేస్తామని నియోజకవర్గ ప్రజలు ఎటువంటి సమస్య ఉన్న ములకలచెరువు నందుగల తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి విచ్చేసి వారి సమస్యలను తెలియజేసుకోవచ్చని వెల్లడించారు. ప్రజలకు ఎప్పటికీ అందుబాటులోనే ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళామూర్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



# గొట్టిపాటి దంపతులను కలిసిన బొమ్మిరెడ్డి

## నాటక అకాడమీ డైరెక్టర్‌గా నియామకంపై కృతజ్ఞతలు

దర్శి, (చైతన్యరథం): ఏపీ నాటక అకాడమీ డైరెక్టర్‌గా తాళ్లూరు మండల టీడీపీ మాజీ అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా శనివారం ఆయన దర్శి టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టీడీపీ యువ నాయకుడు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, టీడీపీ సీనియర్ నాయకుడు కడియాల రమేష్‌ను శాలువాలు, పూలమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, తాళ్లూరు ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, మండల టిడిపి అధ్యక్షులు మేడగం వెంకటేశ్వర రెడ్డి, మండలం లోని వివిధ హెూదాల్లో ఉన్న టీడీపీ నాయకులు కార్యక్రమంలో ఉన్నారు.

# ఎరువులపై తప్పుడు ప్రచారం చేస్తే తాటతీస్తాం

అమరావతి, (చైతన్యరథం): రాష్ట్రంలో యూరియా సరఫరాలో ఎటువంటి సమస్య లేకుండా జరుగుతుంటే, వైసీపీ నాయకులు నీచ రాజకీయాలు చేస్తూ కొత్త నాటకాలు ఆడుతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికారి పాతర్ల రమేష్ ధ్వజమెత్తారు. అమరావతిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ కూటమి ప్రభుత్వం పై విష ప్రచారం చేస్తున్న వారి తాట తీస్తామన్నారు. యూరియా రాష్ట్రంలో అందుబాటులో లేదని సోషల్ మీడియాలో వైసీపీకి చెందిన చెత్త బ్యాచ్ తప్పుడు పోస్టులు పెట్టి తమ కూటమి ప్రభుత్వంపై తప్పుడు ప్రచారానికి వైసీపీ తెరలేపిందన్నారు. రైతులను తప్పు ద్రోవ పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు. డిమాండ్ కంటే ఎక్కువగా ఎరువులు అందుబాటులో ఉంచి రైతుల పంటల సాగు నిరాటంకంగా కొనసాగేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు. శుక్రవారం నాటికే 94,892 టన్నుల యూరియా అందుబాటులో ఉండగా వచ్చే పది రోజుల్లో మరొక 30 వేల టన్నులు రానున్నదని ఆయన తెలిపారు. కాఫీ పంటకు బోరర్ తెగులు తగలగానే ప్రభుత్వం అండగా నిలిచి పది



లక్షల రూపాయలు పరిహారం, ట్రాప్‌ల కోసం 50 లక్షలు ప్రభుత్వం విడుదల చేసిందని ఆయన గుర్తు చేశారు. రైతు పక్షపాత చర్యలు వైసీపీకి ఇవి కనపడమని వారికి కనిపించేది ఒకే పని విషప్రచారం చేయడమేనని ఆయన విమర్శించారు నీళు ఇస్తే "కుప్పానికి నీరు ఎందుకు" అంటారని, ఎరువులు తెస్తే "రైతుల చేతికి చేరటం లేదు"అని గగ్గోలు పెడుతున్నారని ఆయన విమర్శించారు మామిడి పండ్లను రోడ్లపై పోయించి తొక్కించిన వారు ఎవరో ప్రజలు మరిచిపోలేదని ఆయన విమర్శించారు.

# స్వర్గీయ రామచంద్రారెడ్డి ఆశీస్సులే శ్రీరామరక్ష

## కుటుంబ సభ్యులతో కలసి నివాళులర్పించిన మంత్రి సవిత కార్యకర్తలు, నాయకుల, కోరిక మేరకు కాంస్య విగ్రహం ఏర్పాటు



పెనుకొండ, (చైతన్యరథం): నాన్న ఆశీస్సులే శ్రీరామరక్ష అని మంత్రి సవిత పేర్కొన్నారు. మండల పరిధిలోని రాంపురం పంచాయితీలో మాజీ మంత్రి యస్ రామచంద్రారెడ్డి 82వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి సవిత కుటుంబ సభ్యులతో కలసి తండ్రి సమాధికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. తన తండ్రి జ్ఞాపకాలను నెమరేసుకుని కన్నీరు పెట్టుకున్నారు. తన తండ్రి స్నేహితులు తనకు ఎంతో నేర్పారని, పేదవారికి సహయ సహాయ పడాలి పది మందికి ఉపాధి చూపాలని తండ్రి నేర్పారన్నారు, అందరి ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయ్యానన్నారు, మీ రుణం తీర్చుకోలేనిదని, నాన్న జ్ఞాపకార్థంతో స్థాపించిన ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ఇప్పటికే విద్య వైద్యకు పెద్ద పీట వేసామని అన్నారు. కార్యకర్తలు, నాయకుల, కోరిక మేరకు రాంపురంలోనూ, పెనుకొండ నియోజకవర్గం కేంద్రంలో రామచంద్రారెడ్డి కాంస్య విగ్రహం ఏర్పాటుచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నియోజకవర్గం కూటమి నాయకులు కార్యకర్తలు పంచాయతీ వాసులు పాల్గొన్నారు.

# చంద్రన్న సూపర్ సిక్స్.. సూపర్ హిట్!

## స్త్రీ శక్తి విజయోత్సవ ర్యాలీతో హెూరెత్తిన వింజమూరు, ర్యాలీలో పాల్గొన్న ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్

వింజమూరు, (చైతన్యరథం): చంద్రన్న సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని, స్త్రీ శక్తి పథకం బంపర్ హిట్ కావడంతో ఉదయగిరి నియోజకవర్గంలోని మహిళా మణులు, వింజమూరులో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. స్థానిక బంగ్లా సెంటర్ నుండి, ఎస్వీఎస్ కళ్యాణమండపం వరకు చంద్రన్న నినాదాలతో ర్యాలీని హెూరెత్తించారు. ర్యాలీలో ముఖ్యఅతిథిగా ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన విజయోత్సవ సభలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఆడపడుచులంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి వెనలేని అభిమానమని, వారిని స్థితిమంతులను చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. గడిచిన ఏడాది కాలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పెంపకం, ఉచిత గ్యాస్ సిలిండర్, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ,స్త్రీ శక్తి పథకం, అద్భుతంగా అమలు చేశారన్నారు. మంత్రి నారా లోకేష్ విద్య వ్యవస్థలో నూతన వరవడి సృష్టిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పార్టీ అధ్యక్షుడు అబ్దుల్‌అజీజ్ మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్ రాష్ట్ర కార్యదర్శిలు మన్నేటి వెంకటరెడ్డి, ఎల్ సి రమణారెడ్డి, ఎంపీపీ మెట్టుకూరి శిరీషా, మాజీ జెడ్పిటిసి సభ్యులు, కలివేల జ్యోతి, తెలుగు మహిళ అధ్యక్షురాలు,కోడవ కంటి భాగ్యమ్మ, స్టేట్ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ ఆవుల అరుణ, టెలికాం అడ్వైజర్ కమిటీ డైరెక్టర్ తాటికొండ అనూష, తెలుగు మహిళ అధ్యక్షు రాళ్లు అప్ప సాని హాజరతమ్మ ,నూతల పాటి జయలక్ష్మి, పి బాల చెన్నమ్మ, అక్కమ్మ, వేమూరి భాగ్యలక్ష్మి, కుంకు జయలక్ష్మి, సీమిలి శ్రీదేవి, మొక్క సుజాత, మేదరమెట్ల సునీత, వి అనురాధ, టిడిపి సెక్రెటరీ, వంటేరు పద్మమ్మ, ఎంపీటీసీ సభ్యులు, వనిపెంట హైమావతి, వైభవాని, మట్ల శాంతి, తమ్మిశెట్టి వెంకటసుబ్బమ్మ, సర్పంచులు, నల్లగొండ సృజన, ఉప్పు రేట్ల సుబ్బలక్ష్మి, గాజులపల్లి భారతి, పెండ్యాల పద్మ, మతకాల తిరుపతమ్మ, సత్తెనపల్లి వరలక్ష్మి, నాగినేని ఆదిలక్ష్మమ్మ, తెల్ల గొర్ల సుశీలమ్మ, కందుల నాగేశ్వరి, ఉండేలా నాగమ్మ, పి హజరతమ్మ, మొక్క సుజాత, గోగుల మంజుల, బుర్రి శ్రీవాణి, ఉన్నం సరస్వతి,మండల కన్వీనర్లు గూడ నరసారెడ్డి, సిహెచ్ బయన్న, బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, మధు మోహన్ రెడ్డి, చంద్ర మధుసూదన్ రావు, పేలపూడి వెంకటరత్నం, ఉండేలా గురువారెడ్డి, కప్ప ప్రభాకర్ రాజు,పోలినేని చంద్రబాబు నాయుడు,పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, సీనియర్ నాయకులు, చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, గణపం సుదర్శన్ రెడ్డి, మంచాల




శ్రీనివాసులు నాయుడు,వనిపెంట సుబ్బారెడ్డి, జూపల్లి రాజారావు, అంకినపల్లి ఓబుల్ రెడ్డి, కోడూరు నాగిరెడ్డి,ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, కూనల వెంకటేశ్వర్లు, చీకుర్తి రవీంద్రబాబు, చల్లా శ్రీనివాసులు యాదవ్, పాములపాటి మాల్యాద్రి, పీవీ నాయుడు, గాలి రామ్మోహన్ నాయుడు, ఏగినేని శ్రీనివాసులు నాయుడు, పేరం సుధాకర్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, కటకం ప్రసన్నకుమార్, బండారు సత్యనారాయణ, ముంతా శ్రీనివాసులు యాదవ్, నల్లి పోగు నరసింహులు, బొజ్జ నరసింహులు, మట్ల నాగయ్య, నల్లి పోగు రాజా, దాసరి అశోక్, పోలినేని రమేష్, వేలూరి వెంకటేశ్వర్లు, గోరంట్ల నరసింహ, గొడుగులూరి మాలకొండ రాయుడు, ఆంధ్ర బాల గురువారెడ్డి, సంధి రెడ్డి నాగేశ్వరరావు, యారవ కిష్టయ్య, ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, గువ్వల కృష్ణారెడ్డి, దాట్ల కృష్ణారెడ్డి, దాట్ల రమణారెడ్డి, బొల్లినేని వెంకట రామారావు, పూనూరు భాస్కర్ రెడ్డి, చింతా సుబ్బారెడ్డి , వర్తినేని వెంకటేశ్వర్లు,వేమూరి దొరస్వామి నాయుడు, టీవీ సుబ్బారావు,ఎం రాఘవరెడ్డి, కే కొండప నాయుడు, తాతయ్య, మాధవరావు, బి వెంకయ్య, పాముల సుబ్బరాయుడు, రావెళ్ల నాగేంద్ర, కామేపల్లి వెంకటరత్నం, వెంకటనారాయణ, పులిచర్ల వెంకటనారాయణ,దేగ మధు యాదవ్ ఉన్నారు.

జోన్-5
(నంద్యాల, కర్నూలు, హిందూపురం, అనంతపురం, కడప)
చైతన్యరథం

# సీఎం చంద్రబాబు సభతో అనంత అదరాలి

## కూటమి శ్రేణులకు మంత్రుల బృందం పిలుపు




అనంతపురం, (చైతన్యరథం) ఈనెల 10న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురం పర్యటనలో భాగంగా విచ్చేస్తున్న సందర్భంగా స్థానిక జిఎంఆర్ ఇంద్రప్రస్థ శ్రీనగర్ కాలనీ వైపు ఉన్న ప్రాంతంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ కార్యక్రమం రాష్ట్రస్థాయి సభ కార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్లను రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక వాణిజ్య, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, వెనుకబడిన వర్గాల సంక్షేమం చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత, రాష్ట్ర మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పి నారాయణ , ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ లు సంయుక్తంగా సభా వేదిక ఏర్పాటు, ఇతర పనులను పరిశీలించారు. అనంతరం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ,హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారథి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, సింగనమల శాసన సభ్యురాలు బండారు శ్రావణి, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వెంకటశివుడు యాదవ్ , అహుడా ఛైర్మెన్ వరుణ్, రాష్ట్ర నాయకులు కే. రవీంద్ర(నాని), కిలారి రాజేష్, చిజలక మధుసూదన్ రెడ్డి జనసేన జిల్లా అధ్యక్షులు సత్యసాయి జిల్లా, అనంతపురం జిల్లా బిజెపి అధ్యక్షులు కొనకండ్ల రాజేష్, రాష్ట్ర మీడియా ప్రతినిధి బీవీ వెంకట రాముడుతో పాటు పలువురు కూటమి ముఖ్య నాయకులతో కలిసి సమీక్షించి మాట్లాడారు. సభ నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమన్వయంతోకార్యక్రమాలను వి యవంతం చేయాలని తెలిపారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొనే వారికి ఇబ్బందులు లేకుండా బాధ్యతాయుతంగా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. పార్కింగ్, భోజన వసతి, వేదిక ఏర్పాటు, భద్రత, ట్రాఫిక్ సడలింపు చర్యలు, త్రాగునీటి సౌకర్యం, నిరంతర విద్యుత్ సరఫరా ,పారిశుద్ధ్య పనులు తదితర మౌలిక వసతుల కల్పన అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రణాళిక బద్ధంగా పనులను పూర్తి చేయాలని మంత్రులు సభా కార్యక్రమాల నిర్వహణ బృందానికి సూచించారు.

అనంతరం ప్రెస్ మీట్‌లో మంత్రులు మాట్లాడుతూ ఈ నెల 10న నిర్వహించనున్న సూపర్ సిక్స్ – సూపర్ హిట్ విజయోత్సవ కార్యక్రమం సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.





# సీఎం చంద్రబాబు సభను విజయవంతం చేయాలి

## ముఖ్య నేతలతో సమావేశమైన మంత్రి సవిత పిలుపు



పెనుకొండ, (చైతన్యరథం): ముఖ్యమంత్రి పర్యటనకు పెద్ద ఎత్తున పెనుకొండ నియోజకవర్గం నుంచి తరలి వెళ్లాలని మంత్రి సవితమ్మ పార్టీ కార్యాలయంలో నాయకులతో సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు, పరిశీలకులు మార్క్ ఫెడ్ ఛైర్మన్ బంగారాజుతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఈ నెల 10న 'సూపర్ సిక్స్ సూపర్ హిట్' పేరుతో అనంతపురంలో నిర్వహించనున్న బహిరంగ సభకు భారీగా తరలి రావాలని టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సభకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హాజరుకానున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని అందరం కలిసి విజయవంతం చేద్దామని మంత్రి సవిత కోరారు.

# అనంత సభకు భారీగా తరలిరండి

## టీడీపీ శ్రేణులకు ఎమ్మెల్యే పల్లె సిందూరరెడ్డి పిలుపు

పుట్టపర్తి, (చైతన్యరథం): ఈనెల 10న అనంతపురం నగర శివారులలో జరగనున్న "సూపర్ సిక్స్, సూపర్ హిట్" బహిరంగ సభ విజయవంతం చేయాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సిందూరరెడ్డి పిలుపునిచ్చారు. ఈ లక్ష్యంతో పుట్టపర్తి నియోజకవర్గం మండల నాయకులు, క్లస్టర్, బూత్ ఇన్చార్జులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరిశీలకులు తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ బచ్చుల పుల్లయ్య, ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ ఎన్ బాలాజీ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సూపర్ సిక్స్, సూపర్ హిట్ సభలో రాప్తాడు సత్తా చాటాలి

## పర్చూరు ఎమ్మెల్యే సాంబశివ రావు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు

అనంతపురంలో జరగనున్న సూపర్ సిక్స్–సూపర్ హిట్ విజయోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి రాప్తాడు నియోజకవర్గంలో టీడీపీ సత్తా ఏంటో చూపించాలని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. ఈనెల 10న విజయోత్సవ సభ జరగనున్న నేపథ్యంలో దీనిని విజయవంతం చేసేందుకు నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. రాప్తాడు టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో రాప్తాడు నియోజకవర్గం కో–ఆర్డినేషన్ కమిటీ సభ్యులు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ మన్నే సుబ్బారెడ్డి, రాప్తాడు అబ్జర్వర్ ఆదోని కృష్ణమ్మ ఇతర కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సభకు ఎంత మంది వస్తారు.. వారి వాహనాలు, భోజన సౌకర్యాలు ఎలా చేయాలన్న అంశం గురించి నాయకులు చర్చించారు. కార్యక్రమానికి సంబంధించి నాయకులు దిశానిర్దేశ్యం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గత రెండేళ్లలో రాష్ట్ర స్థాయి కార్యక్రమాలు జిల్లాలో ఏవీ జరగలేదని.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సభ జరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. గ్రామాల్లో వార్డుల దగ్గర నుంచి ప్రతి నాయకుడు, కార్యకర్త ఈ సభను విజయవంతం చేసే బాధ్యత తీసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తోందని.. ఇందులో సూపర్ సిక్స్ పథకాలను ఏడాదిలోపే అమలు చేశామన్నారు. మరీ ముఖ్యంగా ఇంట్లో ఎంతో మంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం కింద 15వేల రూపాయల సాయం, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, పింఛన్లు పెంపు, అన్నదాత సుఖీభవ వంటి పథకాలపై హర్షం వ్యక్తమవుతోందన్నారు. మహిళలు ఎక్కువగా ప్రభుత్వ పథకాలపై సంతోషంగా ఉన్నారన్నారు. ఎక్కడ ఏ మహిళను పలుకరించినా.. ఈ పథకాల గురించి మాట్లాడుతున్నారన్నారు. అందుకే రాప్తాడు నియోజకవర్గం నుంచి 50వేల మందికి తగ్గకుండా జనం తరలివచ్చే అవకాశం ఉందన్నారు. ఇందులో సగం మందికి పైగా మహిళలే ఉంటారన్నారు. మరోవైపు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ రాప్తాడు అంటే తెలుగుదేశం పార్టీకి కంచుకోట అన్నారు. ఇక్కడి ప్రజలు పరిటాల కుటుంబాన్ని, టీడీపీని ఎంతగా ఆదరిస్తున్నారో అందరికీ తెలుసునన్నారు. ఇప్పుడు మనకు అత్యంత సమీపంలోనే రాష్ట్ర స్థాయిలో విజయోత్సవ సభ నిర్వహిస్తున్న నేపథ్యంలో దీనిని విజయవంతం చేయాల్సిన బాధ్యత కూడా మనపై ఉందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ఏ సభ జరిగినా రాప్తాడు నుంచి భారీ కార్యకర్తలు తరలివస్తారన్నారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో భారీగా జనం వచ్చేలా చూడాలన్నారు. మనం గతంలో జగన్మోహన్ రెడ్డి లాగా ఇచ్చిన మాట తప్పలేదని.. ప్రతి హామీని నెరవేరుస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ పథకాలపై ప్రజల్లో మంచి స్పందన ఉందని.. మరీ ముఖ్యంగా మహిళలు ఈ ప్రభుత్వ పని తీరుపై సంతోషంగా ఉన్నారన్నారు. స్వచ్ఛందంగానే ఈ కార్యక్రమాన్ని తరలివచ్చే అవకాశం ఉందని.. ఇలాంటి సమయంలో నాయకులు చొరవ తీసుకుంటే ఈ సభను మరింత విజయవంతం చేయవచ్చన్నారు.





## ఐరాసా సమావేశానికి మోదీ దూరం

# భారత్ కీలక నిర్ణయం

భారీ సుంకాల విధింపు నేపథ్యంలో భారత్, అమెరికా సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో భారత్ కీలక నిర్ణయం తీసుకుంది. అమెరికాలో జరగనున్న ఐరాస జనరల్ అసెంబ్లీ సమావేశాలకు ప్రధాని మోదీ హాజరు కావడం లేదని తెలుస్తోంది. ఈ నెల 9 నుంచి ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 80వ సెషన్ ప్రారంభమవుతుంది. 23 నుంచి 29 వరకు సర్వసభ్య దేశాల ప్రతినిధుల అత్యున్నత స్థాయి సమావేశాలు జరుగుతాయి. ఇందులో బ్రెజిల్ దేశాధినేత ప్రసంగంతో సమావేశాలు మొదలవుతాయి. అనంతరం అమెరికా అధినేత డొనాల్డ్ ట్రంప్ మాట్లాడతారు. తర్వాత భారత మంత్రి ప్రసంగం ఉంటుందని ఐరాస తన షెడ్యూల్లో పేర్కొంది. దీని ప్రకారం యూఎన్ సమావేశాలకు మోదీ దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆయన స్థానంలో విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ప్రసంగించనున్నారని సమాచారం. ఇది తుది షెడ్యూల్ కానందున సమావేశాల ప్రారంభానికి ముందు కొన్ని మార్పులు జరిగే అవకాశం ఉంది. ఇజ్రాయెల్, చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్ దేశాధినేతలు కూడా సమావేశాల్లో ప్రసంగించనున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో మోదీ అమెరికాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నారంటూ.. ట్రంప్ ఇటీవల భారత్పై 50 శాతం సుంకాలు విధించారు. దీంతో ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో మోదీ యూఎన్ సమావేశాలకు కూడా దూరం కానుండటం గమనార్హం.

# తత్వం బోధపడిన ట్రంప్


### స్వరం మార్చి మోదీపై పొగడ్తలు



శుంకాల నేపథ్యంలో భారత్, అమెరికా సంబంధాలు దెబ్బతిన్న సంగతి తెలిసిందే. తాజాగా మోదీ గొప్ప ప్రధాని అంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రశంసించడం, ఆ వెంటనే మోదీ స్పందించడం చకచకా జరిగిపోయాయి. ఈ క్రమంలో ఇరుదేశాల సంబంధాలపై భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ మాట్లాడారు. అమెరికాతో భాగస్వామ్యానికి మోదీ అధిక ప్రాధాన్యత ఇస్తారని వ్యాఖ్యానించారు. ట్రంప్తో కూడా ఆయనకు బలమైన వ్యక్తిగత సంబంధాలు ఉన్నాయన్నారు. అగ్రరాజ్యంతో భారత అధికారుల సంప్రదింపులు కొనసాగుతున్నా యని వెల్లడించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందనే కారణంతో భారత్పై ట్రంప్ భారీగా సుంకాలు విధించారు. చైనా, రష్యా, భారత్ దగ్గరైన నేపథ్యంలో ఆయన స్వరం మారుస్తూ.. మోదీ గొప్ప ప్రధాని అంటూ ప్రశంసలు కురిపించారు. భారత్–అమెరికాలది ప్రత్యేక బంధమని, దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. ట్రంప్ వ్యాఖ్యలపై మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. ఇరుదేశాల సంబంధాలపై ట్రంప్ భావాలు, సానుకూల దృక్పథాన్ని అభినందించారు. భారత్, అమెరికా మంచి భవిష్యత్తు, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయన్నారు.

# ఎర్రకోటలో భారీ దొంగతనం

## రూ. కోటి విలువైన కలశాల చోరీ



ఢిల్లీలోని ఎర్రకోటలో భారీ దొంగతనం జరగడం కలకలం రేపింది. ఇటీవల ఎర్రకోటలో జరిగిన ఓ మతపరమైన కార్యక్రమంలో రూ.కోటి విలువగల రెండు కలశాలు చోరీకి గురైనట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ నెల 3వ తేదీ ఉదయం ఎర్రకోటలో ఓ ఆధ్యాత్మిక కార్యక్రమం జరిగింది. కార్యక్రమం అనంతరం పూజ కోసం తాను తీసుకువచ్చిన 700 గ్రాముల బంగారు కలశం, వజ్రాలు, మాణిక్యాలు, పచ్చలతో పొదిగిన 115 గ్రాముల మరో చిన్న బంగారు కలశం కనిపించలేదని వ్యాపారవేత్త సుధీర్ కుమార్ జైన్ ఎర్రకోట నిర్వాహకులకు ఫిర్యాదు చేశారు. పూజా కార్యక్రమానికి ప్రముఖులు హాజరవ్వడంతో తాము పక్కకు వెళ్లామని.. అంతలోనే ఈ దొంగతనం జరిగిందని పేర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలంలోని సీసీ కెమెరాలను పరిశీలించగా ఎవరూ లేని సమయంలో ఓ వ్యక్తి పూజాసామగ్రి ఉన్న గదిలోకి వెళ్లి.. రెండు కలశాలను సంచిలో వేసుకుంటున్న దృశ్యాలు కనిపించాయి. అనంతరం అతడు అక్కడి నుంచి బయటకు జారుకున్న దృశ్యాలు రికార్డయ్యాయి. దీంతో కేసు నమోదు చేసి, గాలింపు చర్యలు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిపై ఇప్పటికే పలు ఆలయాల్లో దొంగతనానికి యత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. కలశాలను దొంగలిస్తున్న దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్గా మారాయి.

# యూపీలో న్యూడ్ గ్యాంగ్ వీరంగం

## బెంబెలెత్తుతున్న మహిళలు - డ్రోన్లతో రంగంలోకి దిగిన పోలీసులు



ఉత్తర్ ప్రదేశ్లోని మీరట్లోని న్యూడ్ గ్యాంగ్ హల్చల్ చేస్తుండడంతో అక్కడి ప్రజలు హడలెత్తిపోతున్నారు. కొద్ది రోజులుగా మీరట్లోని పలు గ్రామాల్లోకి కొందరు పురుషులు నగ్నంగా వచ్చి మహిళలను నిర్జన ప్రాంతాలకు ఈడ్చుకెళు న్నట్లు అక్కడి వారు తెలిపారు. ఇప్పటి వరకు నాలుగుసార్లు ఆ ముఠా మహిళలపై దాడి చేసినట్లు పేర్కొన్నారు. ఇటీవల మీరట్లోని భారాలా గ్రామంలో ఓ మహిళ ఒంటరిగా ఆఫీసుకు వెళ్తున్న సమయంలో నిర్జన ప్రదేశంలో న్యూడ్ గ్యాంగ్ ఆమెను పొలంలోకి లాక్కెళ్లడానికి యత్నించినట్లు గ్రామస్థులు తెలిపారు. బాధిత మహిళ కేకలు వేయడంతో, వారు అక్కడి నుంచి పారిపోయారన్నారు. స్థానికంగా వారి కోసం గాలించినా ఎవరూ కనిపించలేదని అన్నారు. అయితే తనను లాక్కెళ్లడానికి యత్నించిన వ్యక్తులు ఎటువంటి దుస్తులు ధరించలేదని బాధిత మహిళ పేర్కొంది. తమ గ్రామంలోని ముగ్గురు మహిళలకు ఇటువంటి పరిస్థితే ఎదురైనప్పటికీ భయం, అవమానభారంతో ఈ విషయాన్ని బయటకు వెల్లడించలేదని, పరిస్థితులు తీవ్రంగా మారుతుండడంతో పోలీసులను ఆశ్రయించామని గ్రామ పెద్ద తెలిపారు. భారాలా, దౌరాలా సహా పలు గ్రామాల ప్రజలు కూడా తాము న్యూడ్ గ్యాంగ్ను చూశామని చెప్పడంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు ప్రారంభించారు. ఇప్పటి వరకు ఎటువంటి అనుమానితులను గుర్తించలేదని తెలిపారు. గ్రామాలకు సమీపంలో ఉండే అటవీ ప్రాంతంలో ఈ ముఠాలు ఉన్నాయా అనే విషయం తెలుసుకోవడానికి డ్రోన్లను ఉపయోగించి గాలింపు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా గ్రామాల్లోని పలు ప్రాంతాల్లో పోలీసులను మోహరించినట్లు తెలిపారు.

# అంతలోనే ఆపరేషన్ సిందూర్ ఆగలేదు

- **తీవ్ర పరిణామాల నేపథ్యంలో ముగిసింది**
- **ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది వెల్లడి**



జమ్మూకశ్మీర్లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ ఆపరేషన్ అందరూ అనుకున్నట్లు మూడు రోజుల్లోనే ముగిసిపోలేదని, చాలా రోజులు కొనసాగిందని ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. ఢిల్లీలో 'ఆపరేషన్ సిందూర్, ది అన్టోల్డ్ స్టోరీ ఆఫ్ ఇండియన్స్ డీప్ స్ట్రైక్స్ ఇన్సైడ్ పాకిస్థాన్' అనే పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు..

'పాకిస్థాన్తో మే 10న యుద్ధం ముగిసిందని మీరు అనుకుంటున్నారు. కానీ కాదు. అనేక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉండటంతో.. అది చాలా రోజులు కొనసాగింది. ఆ విషయాలన్నీ ఇక్కడ వెల్లడించలేను' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాక్ మద్దతు ఉన్న ఉగ్రవాదులు ఇంకా ఉన్నారని, సరిహద్దు వెంబడి వారి చొరబాటు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. భారత్ చేపట్టిన ఆపరేషన్లో ఎంత మంది ఉగ్రవాదులు హతమయ్యారో అందరికీ తెలుసన్నారు. ఆపరేషన్ సమయంలో సాయుధ దళాల సహకారాన్ని ఆయన ప్రశంసించారు. ఇటీవల కేంద్రం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలను ద్వివేది స్వాగతించారు. డ్రోన్లపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించడం హర్షణీయమన్నారు. భారత్ 'ఆపరేషన్ సిందూర్తో పాక్, పీవోకేలోని ఉగ్ర శిబిరాలే లక్ష్యంగా మెరుపుదాడులు చేసింది. అత్యంత కచ్చితత్వంతో కీలక ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. దీంతో ఇరుదేశాల మధ్య కొన్ని రోజులపాటు భీకర ఘర్షణ వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. అనంతరం పాక్ అభ్యర్ధన మేరకు భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది.

# కర్ణాటక సీఎం సిద్ధరామయ్యకు జరిమానా

- **ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనకు మూల్యం**
- **50 శాతం డిస్కౌంట్ స్కీంతో చెల్లింపు**

ట్రాఫిక్ చలానాలపై వాహనదారులకు ఊరట కల్పిస్తూ కర్ణాటక ప్రభుత్వం ఇటీవల 50 శాతం డిస్కౌంట్ స్కీమును ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రయాణించే కారుపైనా చలానాలు ఉన్నాయి. దీంతో ఈ రాయితీని ఉపయోగించి ఆయన కూడా జరిమానాలు కట్టేశారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రయాణించే కారుపై మొత్తం ఏడు ఉల్లంఘనలు నమోదయ్యాయి. ఇందులో సీటు బెల్ట్ ధరించనందుకు ఆరుసార్లు, అతివేగానికి సంబంధించి ఒకసారి చలానా పడింది. సీఎం కారుకు జరిమానా ఉన్నా చెల్లించలేదని సామాజిక మాధ్యమాల్లో ఇటీవల తీవ్ర చర్చ నడిచింది. దీంతో సీఎం యంత్రాంగం డిస్కౌంట్ పథకాన్ని ఉపయోగించుకుంది. ఈ చలానాలకుగానూ రాయితీ అనంతరం రూ.8750 చెల్లించింది. జరిమానా పడిన వాహనదారులు సగం కడితే.. మిగతా మొత్తాన్ని మాఫీ చేస్తామని ప్రభుత్వం చెప్పింది. ఆగస్టు 21న ప్రారంభించిన ఈ స్కీమ్ సెప్టెంబరు 19వ వరకు అమల్లో ఉండనుంది. రాయితీ పథకంతో ఇప్పటివరకు రూ.40కోట్లు వసూలైనట్లు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు వెల్లడించారు.

# మోదీ గొప్ప ప్రధానే కానీ..

- భారత్ -అమెరికా సంబంధాలపై ట్రంప్ వ్యాఖ్యలు
- మోదీతో ఎప్పుడూ స్నేహంగానే ఉంటానని వ్యాఖ్య



భారీ సుంకాల విధింపుతో భారత్- అమెరికా సంబంధాలు దెబ్బతిన్న తరుణంలో.. డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. నరేంద్ర మోదీ గొప్ప ప్రధాని అంటూ ప్రశంసిస్తూ ఆసక్తిని రేకెత్తించారు. భారత్, రష్యాలకు దూరమయ్యామంటూ ట్రూత్ సోషల్లో ట్రంప్ పోస్టు పెట్టిన పోస్టుపై మీడియా ప్రశ్నలకు పైవిధంగా స్పందించారు. రష్యానుంచి భారత్ పెద్ద మొత్తంలో చమురు కొనుగోలు చేయడం తనను నిరాశకు గురిచేసిందని వ్యాఖ్యానించారు. అక్కడి చమురు కొనుగోలు చేయొద్దని భారత్‌కు చెప్పానన్నారు. వెనక్కి తగ్గకపోవడంతో భారత దిగుమతులపై పెద్ద మొత్తంలో టారిఫ్‌లు విధించాల్సి వచ్చిందన్నారు. అయితే, తాను విధించిన 50శాతం సుంకాలు చాలా ఎక్కువేనని ట్రంప్ అంగీకరించడం విశేషం. భారత ప్రధాని నరేంద్ర మోదీతో తనకున్న వ్యక్తిగత సంబంధాల గురించీ ట్రంప్ ప్రస్తావించారు. భారత్‌తో సంబంధాల పునరుద్ధరణకు సిద్ధంగా ఉన్నారా? అని మీడియా ప్రశ్నకు 'కచ్చితంగా' అని ట్రంప్ బదులిచ్చారు. 'నేను ఎప్పుడూ అదే కోరుకుంటా. ప్రధాని మోదీతో నేనెప్పుడూ స్నేహంగానే ఉంటాను. ఆయన గొప్ప ప్రధాని. కానీ.. ప్రస్తుత సమయంలో ఆయన చేస్తున్నది నాకు నచ్చడం లేదు. భారత్- అమెరికా మధ్య ప్రత్యేకమైన సంబంధముంది. దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు' అని సమాధానమిచ్చారు. ఇటీవల మోదీ అమెరికాలో పర్యటించిన విషయాన్నీ ట్రంప్ గుర్తు చేశారు. అంతకుముందు భారత్, రష్యాలను అమెరికా కోల్పోయిందని.. అవి రెండూ చైనా చీకటి వలయంలో చిక్కుకున్నాయని ట్రంప్ ట్రూత్ సోషల్లో వ్యాఖ్యానించడం తెలిసిందే. భారత ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్లు కలిసివున్న ఫొటోను కూడా పోస్టు చేశారు. ఆ మూడు దేశాలు సుదీర్ఘ, సుసంపన్న భవితవ్యం కలిగి ఉండాలని కోరుకుంటున్నట్లు వ్యంగ్యాస్త్రాలు విసిరారు. రష్యా, ఉత్తర కొరియాలతో కలిసి చైనా తమపై కుట్ర పన్నుతున్నాయంటూ ట్రంప్ ఆరోపించడం తెలిసిందే.

### గోల్ఫ్ రిసార్ట్లో జీ20 సమ్మిట్..

2026 జీ20 శిఖరాగ్ర సదస్సును మియామిలోని తన సొంత గోల్ఫ్ రిసార్టులో నిర్వహించనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. వచ్చే ఏడాది డిసెంబరులో సమ్మిట్ జరగనుంది. అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిఫెన్స్‌ను 'డిపార్ట్మెంట్ ఆఫ్ వార్'గా మార్చే ఉత్తర్వులపై ట్రంప్ సంతకం చేయడం తెలిసిందే.

## 'కెనడా'నుంచే ఖలీస్తానీలకు నిధులు!

### స్పష్టం చేస్తోన్న టెర్రర్ ఫైనాన్సింగ్ నివేదిక

కెనడా వేదికగా ఖలిస్థానీ ఉగ్రవాదులు దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు భారత్ అనేక సందర్భాల్లో ఆరోపించింది. ఈ క్రమంలోనే కెనడా ప్రభుత్వం టెర్రర్ ఫైనాన్సింగ్‌పై తాజాగా ఓ నివేదిక విడుదల చేసింది. ఇక్కడి రెండు ఖలిస్థానీ ఉగ్ర సంస్థలకు తమ దేశం నుంచే నిధులు అందాయని తెలిపింది. వాటిని 'బబ్బర్ ఖాల్సా ఇంటర్నేషనల్', 'ఇంటర్నేషనల్ సిఖ్ యూత్ ఫెడరేషన్'గా పేర్కొంటూ.. '2025 అసెస్మెంట్ ఆఫ్ మనీలాండరింగ్ అండ్ టెర్రరిస్ట్ ఫైనాన్సింగ్ రిస్క్ ఇన్ కెనడా' పేరిట రూపొందించిన నివేదికలో ప్రస్తావించింది.

"రాజకీయ ప్రేరేపిత హింసాత్మక తీవ్రవాదం కేటగిరీలో ఉన్న హమాస్, హిజ్బుల్లా, ఖలిస్థాన్‌వంటి ఉగ్రసంస్థలకు కెనడా నుంచే నిధులు సమకూరుతున్నట్లు అధికారులు గుర్తించారు. భారత్‌లోని పంజాబ్‌లో స్వతంత్ర దేశస్థాపన కోసం హింసాత్మక మార్గాలకు మద్దతు ఇచ్చే ఖలిస్థాన్ ఉగ్రమూకలు కెనడా సహా అనేక దేశాల్లో నిధులు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. వీటికి గతంలో కెనడాలో విస్తృతమైన నిధులు సేకరణ నెట్‌వర్క్ ఉండేది. కానీ.. ఇప్పుడు ఖలిస్థానీవాదానికి తోడ్పాటునందించే వ్యక్తులే ఆర్థిక సాయం చేస్తున్నట్లు తెలుస్తోంది" అని నివేదిక పేర్కొంది.

"హమాస్, హిజ్బుల్లాలు నిధుల కోసం చారిటబుల్ ట్రస్టులు, స్వచ్ఛంద సంస్థలను దుర్వినియోగం చేయడాన్ని ప్రధాన మార్గంగా ఎంచుకుంటాయి. ఖలిస్థానీ మూకలు సైతం స్వచ్ఛంద సంస్థలతోపాటు తమ నెట్‌వర్క్ ద్వారా నిధుల సేకరణ, తరలింపు చేపట్టాయి. అయితే, ఈ మార్గాల ద్వారా సమకూరే నగదు అంతంతమాత్రమే. మాదకద్రవ్యాల అక్రమ రవాణా అనేది కెనడాకు అతి పెద్ద మనీలాండరింగ్ ముప్పుగా ఉంది" అని నివేదిక పేర్కొంది. ఇదిలా ఉండగా.. తమ భూభాగంనుంచే ఖలిస్థానీ ఉగ్రవాదులు కుట్రలకు ప్రణాళికలు చేస్తున్నది నిజమేనని ఈ ఏడాది జూన్‌లో కెనడా అంగీకరించిన విషయం తెలిసిందే.






## ఫుజీని జయించిన శతాధిక వృద్ధుడు!

సహజంగా వందేళ్లు పైబడినవారు ఇంట్లో చిన్న చిన్న పనులు చేసుకొని విశ్రాంతి తీసుకోవడంతో సంతృప్తి చెందుతుంటారు. జపాన్‌కు చెందిన 102 ఏళ్ల కొకిచీ ఆకుజావా మాత్రం ఆ వయసులో 3,776 మీటర్ల మౌంట్ ఫుజీని అధిరోహించి.. ఆ పర్వతం ఎక్కిన అతిపెద్ద వయస్కుడిగా రికార్డు సృష్టించారు. ఈ ఘనతను 'గిన్నిస్ వరల్డ్ రికార్డు' సంస్థ గుర్తించింది. మధ్యలోనే పర్వతారోహణను ఆపేయాలని అనుకున్నానని, కానీ చుట్టూ ఉన్నవారి ప్రోత్సాహంతోనే ముందుకు సాగానని అకుజావా పేర్కొన్నారు. 96 ఏళ్ల వయసులో కూడా ఓసారి ఈ పర్వతాన్ని అధిరోహించినట్లు తెలిపారు.

## సారీ, నావల్ల కావట్లేదు!

### రష్యా-ఉక్రయిన్ యుద్ధ నిరోధంపై ట్రంప్

అధికారంలోకి వస్తే ఒక్క రోజులోనే రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేస్తా'- అధ్యక్ష ఎన్నికల సమయంలో డొనాల్డ్ ట్రంప్ పదే పదే చెప్పిన మాట ఇది. అయితే, ఆ హామీని తాను నెరవేర్చలేకపోతున్నానని ట్రంప్ తాజాగా అంగీకరించారు, ఆ యుద్ధం ఆపడం చాలా ఈజీ అనుకున్నానని, కానీ, తన హయాంలో చూసిన అత్యంత క్లిష్టమైన ఘర్షణ ఇదేనని వ్యాఖ్యానించారు. అమెరికా కాంగ్రెస్ సభ్యులకు ట్రంప్ వైట్‌హౌస్‌లో ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా ఏడు సుదీర్ఘ యుద్ధాలను తాను ఆపానని మరోసారి చాటింపు వేసుకున్నారు. అయితే, రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని మాత్రం ఆపలేకపోయానని తెలిపారు. "గత ఏడు నెలల కాలంలో నేను చేసినంతగా ఎవరూ చేయలేదు. ఏడు యుద్ధాలను ఆపా. 31ఏళ్లుగా కొనసాగుతున్న ఓ ఘర్షణ ముగియడం అసాధ్యమని అంతా అనుకున్నారు. కానీ, నేను వెళ్లి రెండు గంటల్లో దాన్ని ముగించా. 35-37 ఏళ్లుగా జరుగుతున్న యుద్ధాలను కూడా ఆపా. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో నాకు ఉన్న స్నేహబంధం కారణంగా మాస్కో-కీవ్ యుద్ధాన్ని ముగించడం చాలా సులువైన పని అని భావించా. కానీ, అది అంత ఈజీ కాదు. ఈ రెండు దేశాల మధ్య ఘర్షణను ఆపడం అత్యంత కష్టతరంగా మారింది" అని ట్రంప్ వెల్లడించారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందం కోసం ట్రంప్ గత కొంతకాలంగా తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇటీవల అలాస్కా వేదికగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తోనూ భేటీ అయ్యారు. ఆ చర్చలు ఫలప్రదమైనట్లు ట్రంప్ చెబుతున్నప్పటికీ.. కాల్పుల విరమణకు అధికారిక ఒప్పందం మాత్రం జరగట్లేదు.

# సీల్.. ఆపరేషన్ ఫెయిల్!

- ఉ.కొరియాలో కిమ్‌పై నిఘాకు బగ్ అమర్చే యత్నం
- విఫలమవ్వడంతో వెనుదిరిగిన అమెరికా కమాండోలు
- ఆ విషయం తనకేమీ తెలియదన్న డొనాల్డ్ ట్రంప్

ఉత్తర కొరియాలో నిఘా పరికరాన్ని అమర్చేందుకు అగ్రరాజ్యం గతంలో ఓ ఆపరేషన్ చేపట్టిందన్న కథనం సంచలనం రేకెత్తిస్తోంది. అత్యంత రహస్య ఆపరేషన్లు నిర్వహించే నేవీ సీల్ బృందం ఆ ఆపరేషన్ చేపట్టి విఫలమైందన్నది తాజా కథనం సారాంశం. ఆపరేషన్ నిర్వర్తిస్తున్న సమయంలో అనూహ్య సంఘటనలు తలెత్తి కమాండోలు కాల్పులకు దిగడంతో.. పలువురు ఉ.కొరియా పౌరులు మృతిచెందారని, దీంతో ఆపరేషన్ ముందుకు సాగలేదని అమెరికా వార్తాసంస్థ ది న్యూయార్క్ టైమ్స్ తాజా కథనంలో పేర్కొంది. ఇదే అంశంపై మీడియా అడిగిన ప్రశ్నకు ట్రంప్ బదులిస్తూ.. ఆ విషయాలేమీ తనకు తెలియదని చెప్పడం గమనార్హం.



### ఏమిటీ మిషన్..?

కిమ్ జోంగ్ ఉన్‌కు సంబంధించి ప్రైవేటు కమ్యూనికేషన్‌ను నిరోధించే ఓ ఎలక్ట్రానిక్ బగ్‌ను ఉత్తర కొరియాలో అమర్చాలని అమెరికా భావించింది. తద్వారా నిఘా సమాచారాన్ని వాషింగ్టన్‌కు అందజేయాలన్నది లక్ష్యం. ఇటువంటి అత్యంత రిస్క్‌తో కూడిన మిషన్ చేపట్టాలంటే అధ్యక్షుడి ఆమోదం తప్పనిసరిగా ఉండాల్సిందే. అయితే, 2019లో అమెరికా అధ్యక్షుడిగా ఉన్న ట్రంప్.. ఈ టాప్-సీక్రెట్ నేవీ సీల్ ఆపరేషన్‌కు ఆమోదం తెలిపారని సమాచారం. ఈ మిషన్‌కు సంబంధించి 25మందికి పైగా అధికారులు, సైనిక సిబ్బందిని ఇంటర్వ్యూ చేసినట్లు న్యూయార్క్ టైమ్స్ కథనంలో పేర్కొంది.

ట్రంప్ అధికారం చేపట్టిన తర్వాత అమెరికా-ఉ.కొరియా మధ్య 2018లో దౌత్య చర్చలు మొదలయ్యాయి. ఆ క్రమంలోనే కిమ్ సామ్రాజ్యంలో నిఘా పరికరాన్ని అమర్చాలనే ప్రణాళికను పెంటగాన్ రచించింది. ఇందుకోసం అణు సామర్థ్యం కలిగిన జలాంతర్గామిని ఉ.కొరియా తీరానికి పంపించి.. అక్కడనుంచి రెండు మినీ సబ్‌మెరైన్ల ద్వారా ఒడ్డుకు చేరుకొని నిఘా పరికరాన్ని అమర్చాలనేది ప్లాన్.ఒసామా బిన్ లాడెన్‌ను మట్టుబెట్టిన 'రెడ్ స్క్వాడ్రన్' యూనిట్లోని సీల్ బృందానికి ఈ పనిని అప్పజెప్పింది. అత్యంత సున్నితమైన, రహస్య ఆపరేషన్లను చేపట్టేందుకు అమెరికా దీనిని 1980లో రూపొందించింది.

ఉత్తర కొరియా ఆపరేషన్ కోసం ఇందులో ఉండే కమాండోలు కొన్ని నెలలపాటు రిహార్సల్స్ చేశారు. అయితే, ఉత్తరకొరియా సరిహద్దు ఆంక్షల కారణంగా డ్రోన్లు, ఇతర సాంకేతికత వినియోగించే అవకాశం లేకపోవడం సీల్‌కు సవాలుగా మారింది. కేవలం శాటిలైట్ ఇమేజ్‌లపైనే ఆధారపడడంతో రియల్ టైమ్ సమాచారం లభించే అవకాశం లేకుండా పోయింది. అయినప్పటికీ ఆపరేషన్‌కు నేవీ సీల్ ముందుకెళ్లింది. వియత్నాంలో(2019) కిమ్‌తో ట్రంప్ భేటీ అయ్యేందుకు సిద్ధమవుతున్న సమయంలోనే.. ఓ రోజు రాత్రి 'సీల్' తన ఆపరేషన్‌ను మొదలు పెట్టింది. నలుపు రంగు సూట్లు, నైట్-విజన్ అద్దాలతోపాటు నిఘాకు చిక్కని ఆయుధాలు ధరించిన కమాండోలు అనుకున్న విధంగా తీరానికి చేరుకున్నారు. లక్ష్యాన్ని పూర్తిచేసే అదే సమయంలో వారికి ఓ ఊహించని పరిణామం ఎదురైంది. ఉత్తర కొరియాకు చెందిన ఓ చిన్న బోటు వారి సమీపానికి వచ్చింది. తమవైపు ఫ్లడ్‌లైట్లు వేయడంతో ముప్పు ఎదురైందని గ్రహించిన సీల్ బృందం వారిపై కాల్పులు జరిపింది. సెకన్లలోనే బోటులో ఉన్న వారు ప్రాణాలు కోల్పోయారు. దీంతో అప్రమత్తమైన సీల్.. నిఘా పరికరాన్ని అమర్చకుండానే ఆపరేషన్‌ను అక్కడితోనే ముగించినట్లు తాజా కథనం పేర్కొంది.

2005లో జార్జ్ డబ్ల్యూ బుష్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనూ ఇదే బృందం ఉ.కొరియాలో కోవర్టు ఆపరేషన్ చేపట్టిందట. అయినా ఇప్పటికీ దీనిపై ఎటువంటి బహిరంగ సమాచారం లేదు. అయితే, తాజా ఆపరేషన్ గురించి ట్రంప్ యంత్రాంగం అమెరికా కాంగ్రెస్‌లోని కీలక సభ్యులకూ తెలియజేయలేదని, ఇది ఆందోళనకర విషయమని తాజా కథనం వెల్లడించింది.

# పాక్‌తో మ్యాచ్ ఆడతాం: బీసీసీఐ




మరికొన్ని రోజుల్లోనే యూఏఈ వేదికగా ఆసియా కప్ జరగనున్న నేపథ్యంలో పాకిస్థాన్‌తో ఆడే విషయమై బీసీసీఐ స్పష్టత ఇచ్చింది. పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడుతున్నట్లు తెలిపింది. ఈ నెల 9న ఆసియా కప్ మొదలు కానుండగా మొదటి మ్యాచ్ ఆఫ్గానిస్థాన్, హాంకాంగ్ మధ్య జరగనుంది. టీమ్ ఇండియా తన తొలి మ్యాచ్‌ను 10న యూఏఈతో ఆడనుంది. చిరకాల ప్రత్యర్థి అయిన పాకిస్థాన్‌తో భారత జట్టుకు మ్యాచ్ సెప్టెంబర్ 14న ఉంది. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు ఏప్రిల్ 22న పహల్గాంలో దాడి చేసి 26 మంది పర్యాటకుల ప్రాణాలు కోల్పోవడానికి కారణమయ్యారు. ఈ నేపథ్యంలో టీమిండియా పాకిస్థాన్‌తో ఏ విధమైన క్రికెట్ సంబంధాలు కొనసాగించొద్దు అనే వాదనలు అభిమానులు, మాజీల నుంచి వినిపించాయి. దీంతో ఆసియా కప్‌లో టీమ్ ఇండియా, పాకిస్థాన్ మధ్య మ్యాచ్‌పై సందిగ్ధత నెలకొంది.

భారత అథ్లెట్లు, పాకిస్థాన్ అథ్లెట్లతో క్రీడాపోటీల్లో పోటీపడే విషయంలో నూతన మార్గదర్శకాలను కేంద్ర ప్రభుత్వం ఆగస్టులో విడుదల చేసింది. వీటి ప్రకారం.. టీమ్ ఇండియా శత్రు దేశాలతో ద్వైపాక్షిక సిరీస్‌లకు దూరంగా ఉంటుంది. కానీ, మల్టీ నేషనల్ ఈవెంట్లలో మాత్రం పాల్గొంటుంది. ఈ విషయమై తాజాగా.. బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా ప్రకటనతో ఈ విషయమై ఓ క్లారిటీ వచ్చింది. బీసీసీఐ.. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను తప్పనిసరిగా అనుసరించాలి. మల్టీనేషనల్, ఇంటర్నేషనల్ టోర్నమెంట్లలో పాల్గొనే అంశంపై కేంద్రం స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చింది. ఇలాంటి వేదికలపై.. భారత్‌తో స్నేహపూర్వకంగా లేని దేశాలతో ఆడటంపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు విధించలేదు. కాబట్టి టీమ్ ఇండియా మల్టీనేషనల్ టోర్నమెంట్లలో అన్ని మ్యాచ్లు ఆడుతుందని సైకియా వెల్లడించారు. ఆసియా కప్.. ఆసియా ఖండంలోని దేశాలు పాల్గొనే మల్టీనేషనల్ టోర్నమెంట్ కాబట్టి, మనం ఇందులో పాల్గొనాల్సిందే. అదేవిధంగా, ఏదైనా ఐసీసీ టోర్నమెంట్లో, భారత్‌తో మంచి సంబంధాలు లేని దేశం పాల్గొన్నప్పటికీ, మనం ఆడతాం. కానీ ద్వైపాక్షిక సిరీస్‌ల విషయానికొస్తే.. మనం ఏ శత్రుదేశంతోనూ ఆడబోమని సైకియా వివరించారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే వ్యవహరించాలనేది బీసీసీఐ విధానమని తెలిపారు. ఎనిమిది దేశాలు రెండు గ్రూపులుగా విడిపోయి ఆడతాయి. రెండు గ్రూపుల్లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సూపర్ 4 దశకు చేరతాయి. సూపర్ 4లో అగ్రస్థానంలో నిలిచిన రెండు జట్ల మధ్య ఫైనల్ జరుగుతుంది. ఈ నెల 28న ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది.

# యూఎస్ ఓపెన్ ఫైనల్స్‌లో సినర్, అల్కరాస్



యూఎస్ ఓపెన్-2025తుది దశకు చేరుకుంది. పురుషుల సింగిల్స్‌లో టాప్ ర్యాంకర్లు జనిక్ సినర్,కార్లోస్ అల్కరాస్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. మహిళల సింగిల్స్‌లో టాప్‌సీడ్ అర్యానా సబలెంక, ఎనిమిదో సీడ్ అమంద అనిసిమోవ ఫైనల్స్‌కు చేరుకున్నారు. రెండు ఫైనల్ మ్యాచ్‌లూ ఆదివారమే జరగనున్నాయి.

పురుషుల సింగిల్స్ మరోసారి టాప్ ర్యాంకర్లు జనిక్ సినర్,కార్లోస్ అల్కరాస్ మధ్యే టైటిల్ పోరుఖరారయ్యింది.సెమీస్ లో అలియాసిమ్‌పై సినర్ విజయం సాధించగా..24సార్లు గ్రాండ్‌స్లాం విన్నర్ నొవాక్ జకోవిచ్‌నుఅల్కరాస్ ఓడించాడు.

అగ్రశ్రేణి ఆటగాడు జనిక్ సినర్ అలియాసిమ్ మధ్యగేమ్ దాదాపు మూడున్నర గంటలపాటు సాగింది. చివరికి 6-1,3-6,6-3,6-4 తేడాతో సినర్ విజయం సాధించాడు. రెండో సెట్‌ను గెలుచుకున్న అలియాసిమ్ ఆ తర్వాత అదేజోరుకుడును కొనసాగించలేక పోయాడు. సినర్ ముందు ప్రభావం చూపించ లేకపోయాడు. దీంతో ఒకే ఏడాదిలో నాలుగు గ్రాండ్‌స్లామ్ పోటీల్లో ఫైనల్‌కుచేరిన ఆటగాడిగా సినర్ నిలిచాడు.

**అల్కరాస్ అలవోకగా..**

అత్యధిక గ్రాండ్ స్లాములు నెగ్గిన ఆటగాడిని ఓడించడమంటే సాధారణ విషయం కాదు. కానీ, అల్కరాస్‌కు అది తేలికగా మారిపోయింది. జకోవిచ్‌పై సెమీస్‌లో అలవోకగా విజయం సాధించాడు. రెండో సెట్లో మాత్రమే కాస్త ప్రతిఘటన ఎదురైంది. వరుసగా 6-4, 7-6 (7/4), 6-2 తేడాతో మూడు సెట్లను సొంతం చేసుకున్న అల్కరాస్ ఫైనలుకు దూసుకెళ్లాడు. గత 37 మ్యాచుల్లో 36సార్లు విజేతగా నిలిచిన అల్కరాస్ కేవలం సినర్ చేతిలోనే ఓటమిని చవిచూశాడు. అదీ గత వింబుల్డన్ ఫైనల్ కావడం గమనార్హం. ఇప్పుడు మళ్లీ సినర్‌తోనే యూఎస్ ఓపెన్ టైటిల్ కోసం తలపడాల్సి ఉంది.

# ఆస్ట్రేలియాతో అనధికార టెస్ట్ సిరీస్

**కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్**



ఆస్ట్రేలియాతో జరగనున్న రెండు మ్యాచ్‌ల అనధికారిక టెస్ట్ సిరీస్ కోసం 15 మంది సభ్యులతో కూడిన భారత్-ఎ జట్టును బీసీసీఐ ప్రకటించింది. ఈ జట్టు కెప్టెన్‌గా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ ఎంపికయ్యాడు. వైస్ కెప్టెన్‌గా వికెట్ కీపర్ బ్యాటర్ ధ్రువ్ జురెల్ వ్యవహరించనున్నాడు. అదేవిధంగా దులీప్ ట్రోఫీ-2025కు దూరమైన బెంగాల్ ఆటగాడు అభిమన్యు ఈశ్వరన్ తిరిగి జట్టులోకి వచ్చాడు. అతడితో పాటు దేవత్ పడిక్కల్, నితీశ్ కుమార్ రెడ్డికి కూడా చోటు దక్కింది. నితీశ్ ఇంగ్లండ్ సిరీస్ మధ్యలోనే గాయం కారణంగా స్వదేశానికి వచ్చేశాడు. అతడు ఇప్పుడు పూర్తి ఫిట్నెస్ సాధించడంతో తిరిగి మైదానంలో అడుగుపెట్టేందుకు సిద్ధమయ్యాడు. ఇక ప్రస్తుతం జరుగు తున్న దులీప్ ట్రోఫీలో అదరగొడుతున్న తమిళనాడు వికెట్ కీపర్ బ్యాటర్ నారయణ్ జగదీశన్‌ను సెలక్టర్లు ఎంపిక చేశారు. అయితే ఇదే టోర్నీలో సెంచరీతో మెరిసిన రుతురాజ్ గైక్వాడ్‌ను మాత్రం సెలక్టర్లు పరిగణలోకి తీసుకోలేదు.

అతడితో పాటు మధ్యప్రదేశ్ ఆటగాడు, ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్ ను కూడా సెలక్టర్లు ఎంపిక చేయలేదు. మరోవైపు ఇంగ్లండ్ టూర్లో అరంగేట్రం చేసిన తమిళనాడు ఆటగాడు సాయి సుదర్శన్ సైతం ఈ జట్టులో ఉన్నాడు.

ఫాస్ట్ బౌలర్లగా ప్రసిద్ధ కృష్ణ, గుర్నూర్ బ్రార్, ఖాలీల్ అహ్మద్, యష్ ఠాకూర్లను ఎంపిక చేశారు. కాగా రెండో టెస్టుకు టీమిండియా స్టార్ ప్లేయర్లు కేఎల్ రాహుల్, మహ్మద్ సిరాజ్ జట్టుతో చేరనున్నారు. ఈ విషయాన్ని బీసీసీఐ ధ్రువీకరించింది.

ఆస్ట్రేలియా-ఎ జట్టు రెండు టెస్టులు, మూడు వన్డేలు ఆడేందుకు భారత్‌కు రానుంది. రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ సెప్టెంబర్-16 నుంచి సెప్టెంబర్-23 వరకు జరగనుంది. రెండు మ్యాచ్‌లూ లక్నోలోని ఏకానా స్టేడియంలోనే జరుగుతాయి. అనంతరం అక్టోబర్ 2 నుంచి వెస్టిండీస్-భారత్ టెస్టు సిరీస్ మొదలు కానుంది.

**భారత్-ఎ జట్టు**

శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), అభిమన్యు ఈశ్వరన్, ఎన్ జగదీశన్ (వికెట్ కీపర్), సాయి సుదర్శన్, ధృవ్ జురెల్ (వైస్ కెప్టెన్), దేవదత్ పడిక్కల్, హర్ష్ దూబే, ఆయుష్ బదోని, నితీష్ కుమార్ రెడ్డి, తనుష్ కోటియన్, ప్రసిద్ధ కృష్ణ, గుర్నూర్ బ్రార్, ఖలీల్ అహ్మద్, మానవ్ సుతార్, యష్ ఠాకూర్

# సెంట్రల్ జోన్‌కు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం

- తడబడుతున్న నార్త్ జోన్
- దులీప్ ట్రోఫీ సెమీఫైనల్స్

బెంగళూరులో జరుగుతున్న దులీప్ ట్రోఫీ సెమీ ఫైనల్ మ్యాచ్‌లో వెస్ట్ జోన్‌పై సెంట్రల్ జోన్‌కు కీలకమైనతొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. మూడోరోజు శని వారం ఆట ముగిసేసమయానికి సెంట్రల్ జోన్ తొలి ఇన్నింగ్స్‌లో 8 వికెట్ల నష్టానికి 556 పరుగులు చేసి 118 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. వెస్ట్‌జోన్ తొలి ఇన్నింగ్స్‌లో 438 పరుగులు చేసింది. సెంట్రల్ జోన్ ఆటగాళ్లలో ఎవరూ సెంచరీ సాధించనప్పటికీ అందరూ సమష్టిగా రాణించటంతో భారీ స్కోరు చేయగలిగింది. యష్ ఠాకూర్(4), సారాంశ్ జైన్(37) క్రీజులో ఉన్నారు. సెంట్రల్ జోన్ బ్యాటర్లలో శుభం శర్మ సెంచరీకి నాలుగు పరుగుల దూరంలో 96 పరుగుల వద్ద దురదృష్టవశాత్తూ రనౌట్ అయ్యాడు. రజత్ పటీదార్ 77, ఉపేంద్ర యాదవ్ 87, హర్ష్ దూబే 75, దీపక్ చాహర్ 33 పరుగులు చేశారు. వెస్ట్ జోన్ బౌలర్లలో ధర్మేంద్రసింగ్ జడేజా 4 వికెట్లు తీయగా.. అర్జాన్ నాగ్వాస్ వాలా, షమ్స్ ములానీ, తనుష్ కొటియాన్ తలో వికెట్ తీశారు.

బెంగళూరులోనే సౌత్ జోన్‌తో జరుగు తున్న మరో సెమీ ఫైనల్ మ్యాచ్‌లో నార్త్ జోన్ తడబడుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో సౌత్ జోన్ 536 పరుగులు చేయగా.. మూడో రోజు శనివారం ఆట ముగిసే సమయానికి నార్త్ జోన్ 5 వికెట్ల నష్టానికి 278 పరుగులు చేసింది. శుభం ఖజూరియా (128), సాహిల్ లోత్రా క్రీజులో ఉన్నారు. ఆయుష్ బదోనీ 40, నిషాంత్ సింధు 82 పరుగులు చేశారు. సౌత్ జోన్ బౌలర్లలో గుర్జప్‌నీత్ సింగ్ 3 వికెట్లు తీయగా, నిధీష్ ఒక వికెట్ తీశాడు.

# బ్రెజిల్ వ్యాపారి సంచలన వీలునామా

## ఫుట్‌బాల్ ప్లేయర్‌కు రూ. 10 వేల కోట్ల ఆస్తి

ఆటగాళ్లను అభిమానించడం, ఆరాధించడం సహజమే. వారి కోసం ఏదైనా చేయడం, ఎంతదూరమైనా వెళ్లే ఘటనలు అప్పుడప్పుడు చూస్తుంటాం. కానీ, ఓ అజ్ఞాత బిలియనీర్ మాత్రం బ్రెజిల్ ఫుట్‌బాల్ సూపర్ స్టార్ నెయ్‌మార్ మీద ఉన్న ప్రేమతో సంచలన నిర్ణయం తీసుకున్నాడు. అతడిని ఒక్కసారి కూడా కలవకుండానే తన యావదాస్తిని రాసిచ్చేశారట..! ఈ వార్త ఇప్పుడు నెట్టింట తెగ చర్చనీయాంశమైంది.

బ్రెజిల్‌లోని పోర్టో అలెగ్రికి చెందిన ఓ 31 ఏళ్ల వ్యాపారవేత్త రాసిన వీలునామా ఒకటి తాజాగా బయటికొచ్చింది. 6.1 బిలియన్ బ్రెజిల్ రియల్స్ (అంటే భారత కరెన్సీలో దాదాపు రూ. 10వేల కోట్లు) విలువైన తన సంపద అంతా ఫుట్‌బాల్ సూపర్ స్టార్ నెయ్‌మార్‌కు దక్కాలని ఆ బిజినెస్ మ్యాన్ తన వీలునామాలో రాసినట్లు బ్రెజిల్ మీడియా కథనాలు వెల్లడించాయి. ఆ వ్యాపారవేత్త ఇటీవల మరణించగా.. అతడికి భార్యాపిల్లలు లేరని



పేర్కొన్నాయి. ఈ ఏడాది జూన్ 12న వీలునామాను అధికారికంగా రిజిస్టర్ చేసినట్లు సమాచారం.

ఆ వ్యాపారవేత్తకు నెయ్‌మార్‌తో ఎలాంటి వ్యక్తి గత, వృత్తిపరమైన సంబంధం లేదు. అయినప్పటికీ యావదాస్తిని రాసివ్వడం చర్చనీయాంశమైంది. అయితే, నెయ్‌మార్ పట్ల ఉన్న ఆరాధనా భావంతోనే ఆ బిజినెస్ మ్యాన్ ఈ నిర్ణయం తీసుకున్నారట. నాకు నెయ్‌మార్ అంటే చాలా ఇష్టం. అతడిని చూసినప్పుడల్లా నన్ను నేను చూసుకుంటున్నట్లు అనిపిస్తుంది. తండ్రితో నెయ్‌మార్ అనుబంధం నాకు చాలా స్ఫూర్తినిచ్చింది. అతడు కేవలం అథ్లెట్ మాత్రమే కాదు.. కుటుంబ విలువలు తెలిసిన గొప్ప వ్యక్తి.. అని ఆ వీలునామాలో పేర్కొన్నట్లు తెలుస్తోంది.

అయితే, ఈ వార్తలపై నెయ్‌మార్ టీమ్ స్పందించింది. దీనిపై తమకు ఎలాంటి అధికారిక సమాచారం రాలేదని పేర్కొంది. మరోవైపు, ఈ వీలునామా ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉంది. దీన్ని సవాల్ చేస్తూ పిటిషన్లు దాఖలయ్యే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. 33 ఏళ్ల నెయ్‌మార్ నికర సంపద ప్రస్తుతం 300-330 మిలియన్ డాలర్లుగా ఉన్నట్లు అంచనాలున్నాయి. ఇప్పుడు చట్టపరంగా బిలియనీర్ ఆస్తి దక్కితే గనుక.. ప్రపంచంలోనే అత్యంత సంపన్న అథ్లెట్లలో ఒకడిగా నిలుస్తాడు.

# పుష్ప-ద ర్యాంపేజ్ ఉందన్న సుక్కూ



అల్లు అర్జున్, సుకుమార్ కాంబినేషన్ లో వచ్చిన బ్లాక్‌బస్టర్ 'పుష్ప' సిరీస్‌లో థర్డ్ పార్ట్ 'ది ర్యాంపేజ్' ఉంటుందని దర్శకుడు సుకుమార్ మరోసారి స్పష్టం చేశారు. దుబాయ్ వేదికగా జరిగిన 'సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్' (సైమా)లో పుష్ప-2 తన సత్తా చాటింది. అత్యధిక నామినేషన్లు దక్కించుకున్న 'పుష్ప-2'.. ఏకంగా ఐదు విభాగాల్లో అవార్డులను సొంతం చేసుకుంది. ఉత్తమ నటుడు (అల్లు అర్జున్), ఉత్తమ నటి (రష్మిక), ఉత్తమ దర్శకుడు (సుకుమార్), ఉత్తమ సంగీత దర్శకుడు (దేవి శ్రీప్రసాద్), ఉత్తమ గాయకుడు (శంకర్‌బాబు) విభాగాల్లో 'పుష్ప-2'కు అవార్డులు దక్కాయి. మరోవైపు 'పుష్ప-3: ది ర్యాంపేజ్ పేరిట మూడో భాగం రానున్నట్టు గతంలో పోస్టర్ విడుదలైన విషయం తెలిసిందే. అయితే, తర్వాత ఎలాంటి అప్డేట్ లేదు. అసలు 'పుష్ప-3' ఉంటుందా.. ఉండదా? అన్న అనుమానాలకు సైమా వేదికగా సుకుమార్ క్లారిటీ ఇచ్చారు. వ్యాఖ్యాత అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. 'పుష్ప-3' కచ్చితంగా ఉంటుందిగా.. అన్నారు. దీంతో అల్లు అర్జున్ అభిమానులు ఎగిరి గంతులేస్తున్నారు.

# సైమాను కమ్మేసిన పుష్ప, కల్కి

## ఉత్తమ చిత్రం: కల్కి.. ఉత్తమ నటుడు: అల్లు అర్జున్



దుబాయ్ వేదికగా 'సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్' (సైమా) వేడుక అంగరంగ వైభవంగా జరుగుతోంది. మొదటి రోజు తెలుగు, కన్నడ చిత్రాల్లో ప్రతిభ కనబర్చిన నటీనటులు అవార్డులు సొంతం చేసుకున్నారు. 2024లో విశేష ప్రతిభ కనబరిచిన నటీనటులు, చిత్ర బృందాలకు అవార్డులు అందించారు. సైన్స్ ఫిక్షన్ మూవీగా ప్రేక్షకుల ముందుకు వచ్చి ఆడియన్స్‌ను మరో లోకంలోకి తీసుకెళ్లిన 'కల్కి 2898 ఏడీ' ఉత్తమ చిత్రంగా నిలిచింది. ఇక 13వ 'సైమా' వేడుకల్లో తెలుగులో 'పుష్ప-2', కల్కి సినిమాలు ఎక్కువ అవార్డులను సొంతం చేసుకున్నాయి. ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్, ఉత్తమ నటిగా రష్మిక అవార్డులను సొంతం చేసుకున్నారు. ఉత్తమ దర్శకుడిగా సుకుమార్ అవార్డు గెలుచుకోగా.. ఉత్తమ సంగీత దర్శకుడిగా దేవి శ్రీప్రసాద్ నిలిచారు.

**'సైమా' 2025 అవార్డుల విజేతలు వీళ్లే!**

ఉత్తమ చిత్రం: కల్కి 2898 ఏడీ. ఉత్తమ నటుడు: అల్లు అర్జున్ (పుష్ప2). ఉత్తమ నటి: రష్మిక (పుష్ప2). ఉత్తమ దర్శకుడు: సుకుమార్ (పుష్ప2). ఉత్తమ విలన్: కమల్‌హాసన్ (కల్కి 2898 ఏడీ). ఉత్తమ సహాయ నటుడు: అమితాబ్ బచ్చన్ (కల్కి 2898 ఏడీ). ఉత్తమ సహాయ నటి: అన్నా బెన్ (కల్కి 2898 ఏడీ). ఉత్తమ హాస్య నటుడు: సత్య (మత్తు వదలరా 2). ఉత్తమ సంగీత దర్శకుడు: దేవి శ్రీ ప్రసాద్ (పుష్ప2). ఉత్తమ సినిమాటోగ్రఫీ: రత్నవేలు (దేవర). ఉత్తమ గీత రచయిత: రామజోగయ్య శాస్త్రి (చుట్టమల్లే - దేవర). ఉత్తమ నేపథ్య గాయని: శిల్పారావ్ (చుట్టమల్లే - దేవర). ఉత్తమ నేపథ్య గాయకుడు శంకర్ బాబు (పీలింగ్స్ - పుష్ప2). ఉత్తమ పరిచయ నటి: భాగ్యశ్రీ బోర్సే (మిస్టర్ బచ్చన్). ఉత్తమ నూతన నిర్మాత నిహారిక కొణిదెల (కమిటీ కుర్రోళ్లు). ఉత్తమ నటుడు (క్రిటిక్స్): తేజ సజ్జా (హనుమాన్). ఉత్తమ నటి (క్రిటిక్స్): మీనాక్షి చౌదరి (లక్కీ భాస్కర్). ఉత్తమ దర్శకుడు (క్రిటిక్స్): ప్రశాంత్ వర్మ (హనుమాన్). ప్రైడ్ ఆఫ్ తెలుగు సినిమా అశ్వినీదత్ (వైజయంతీ మూవీస్). ఉత్తమ దర్శకుడు (కన్నడ): ఉపేంద్ర (యూఐ). ఉత్తమ నటుడు (కన్నడ): కిచ్చా సుదీప్. ఉత్తమ నటి (కన్నడ) ఆషిక రంగ నాథ్. ఉత్తమ చిత్రం (కన్నడ): కృష్ణం ప్రణయ సఖి.

# దేవీ సాంగ్‌కి పవన్ ఇంప్రెస్

పవన్ కళ్యాణ్, శ్రీలీల, రాశిఖన్నా కాంబోలో దర్శకుడు హరీష్‌శంకర్ తెరకెక్కిస్తున్న "ఉస్తాద్ భగత్‌సింగ్" షూటింగ్ శరవేగంగా సాగుతోంది. రీసెంట్‌గా ఒక సాంగ్ షూట్ సహా క్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్‌ని పూర్తి చేసినట్టు మేకర్స్ వెల్లడించారు. అయితే ఈ సాంగ్‌కి దేవిశ్రీ ప్రసాద్‌కి పవన్ నుంచి మంచి అప్లాజ్ వచ్చిందట. పవన్ కళ్యాణ్ ఈ సాంగ్‌కి డాన్స్ అదరగొట్టేసినట్టు తెలిపారు. ఆ సాంగ్ విన్నాక పవన్ వచ్చి కరచాలనం చేసి.. తనకే డాన్స్ చేయాలనిపించేలా సాంగ్ ఉందని చెప్పినట్టు దేవీశ్రీ చెబుతున్నాడు. దీనితో సాంగ్ విషయంలో అభిమానులు మరింత ఎగ్జైట్ అవుతున్నారు. అలాగే దీనిపైనే రీసెంట్‌గా వదిలిన పోస్టర్‌కి కూడా మంచి రెస్పాన్స్ వచ్చింది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోన్న సినిమా వచ్చే ఏడాది రిలీజ్‌కి ప్లాన్ చేస్తున్నారు.



# రాజమౌళినుంచే అది నేర్చుకున్నా..




'బాహుబలి-2' ఇంటర్వెల్ సీన్ చూసిన తర్వాత తనకు 'అర్జున్‌రెడ్డి' విషయంలో భయం వేసిందని దర్శకుడు సందీప్ వంగా అన్నారు. 'జయమ్ము నిశ్చయమ్మురా' కార్యక్రమంలో సందీప్ కొన్నిఆసక్తికర విషయాలు పంచుకున్నారు. నటుడు జగపతి బాబు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న టాక్ షో 'జీ 5'లో స్ట్రీమింగ్ అవుతోంది. తాజా ఎపిసోడ్‌కు రామ్ గోపాల్ వర్మ, సందీప్ వంగా అతిథులుగా హాజరయ్యారు.రామ్ గోపాల్ వర్మ గురించి సందీప్ మాట్లాడుతూ.. "ఆయన ఎన్నోవిషయాల్లో నాకు గురువు. ఆయన చిత్రాలు చూసి తెలియని విషయాలు నేర్చుకున్నా. 'సత్య' సినిమా 50, 60 సార్లు చూశాను. అది చూసే ఎడిటింగ్ నేర్చుకున్నా" అన్నారు. "నేను ఇప్పటి వరకూ చూసిన సినిమాల్లో 'బాహుబలి-2' ఇంటర్వెల్ హైలైట్. దానికి మించిన ఇంటర్వెల్ సీన్ ఇప్పటి వరకూ లేదు.అది చూసి నా స్టూడియోకు వచ్చి 'అర్జున్‌రెడ్డి' ఇంటర్వెల్ సీన్ చూశాను. ప్రేక్షకులకు నచ్చుతుందా లేదా? అని ఒక్క నిమిషం భయం వేసింది. ఇంటర్వెల్ కూడా గొప్పగా ఉండాలని రాజమౌళి నిరూపించారు. అర్జున్‌రెడ్డి ట్రైలర్ విడుదలయ్యాక ప్రేక్షకుల స్పందన చూసి నాకు ధైర్యం వచ్చింది" అన్నారు.

ప్రభాస్ హీరోగా తాను తెరకెక్కించ నున్న స్పిరిట్ అప్డేట్‌ను సందీప్ షేర్ చేశారు."ఏ సినిమాకు అయినా షూటింగ్ కంటే ముందే బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ సిద్ధం చేసుకుంటే చాలా సమయం మిగులుతుంది. ఈ విషయం నాకు 'అర్జున్‌రెడ్డి' సమయంలో తెలియలేదు. 'యానిమల్ చిత్రీకరణకు ముందే 80 శాతం మ్యూజిక్ వర్క్ పూర్తి చేశాం. ఇప్పుడు 'స్పిరిట్‌కు అదే పని చేస్తున్నా. ఇప్పటి వరకూ 70శాతం బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ రెడీ అయిపోయింది. ప్రభాస్ స్వీట్ పర్సన్. పెద్దస్టార్ కాబట్టి అతడితో వర్క్ చేయడం ఎలా ఉంటుందో అనుకున్నాను. కానీ, ఎలాంటి ఇబ్బందులు ఉండవని అర్థమైంది. త్వరలోనే షూటింగ్ ప్రారంభించనున్నాం అన్నారు సందీప్ వంగా.

# ఓటీటీకి కన్నడ హిట్టు సినిమా

కన్నడలో సూపర్ హిట్‌గా నిలిచి తెలుగులోనూ విడుదలై విజయాన్ని సొంతం చేసుకుంది 'సు ఫ్రమ్ సో'. ఆగస్టులో ప్రేక్షకుల ముందుకొచ్చిన సినిమా ఎప్పుడెప్పుడు ఓటీటీలోకి వస్తుందా? అని సినీ ప్రియులు వేచి చూశారు. వారి ఎదురు చూపులకు ఫుల్‌స్టాప్ పెడుతూ సెప్టెంబర్ 9నుంచి 'జియో హాస్టార్' వేదికగా స్ట్రీమింగ్ కానుంది. కొన్ని రోజులుగా ఓటీటీలో విడుదలపై ఎన్నో వార్తలు వచ్చినప్పటికీ ఇప్పుడు జియో హాట్‌స్టార్ అధికారికంగా వివరాలుప్రకటించింది. జేపీ తుమినాడ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను తెలుగులో మైత్రీ మూవీ మేకర్స్ విడుదల చేసింది.

**కథేంటంటే:** కర్ణాటకలోని ధర్మస్థలి ప్రాంత సమీపంలో ఉన్న ఓ ఊరిలో జరిగే కథ ఇది. ఊళ్లో ఉండే అశోక్ (జె.పి. తుమినాడ్) పెళ్లినుంచి తిరిగి వెళ్తూ.. తాను ప్రేమించిన అమ్మాయి ఇంటి దగ్గర ఆగుతాడు. సరిగ్గా అప్పుడే ఆ ఇంటి బాత్రూంలో నుంచి ఆ అమ్మాయి మాట వినిపించడంతో దొంగతనంగా ఆమెను చూసే ప్రయత్నం చేస్తాడు. అయితే, అశోక్‌ను గమనించిన ఇద్దరు వ్యక్తులు అతడిని పట్టుకోగా.. తనకు దయ్యం పట్టినట్టు డ్రామా ఆడి తప్పించుకునే ప్రయత్నం చేస్తాడు. కానీ, తెల్లవారే సరికి అశోక్‌కు దయ్యం పట్టిందన్న విషయం ఊళ్లో వైరలైపోతుంది. అతనిలో ఉన్న ఆ దయ్యాన్ని వదిలించేందుకు ఊరి పెద్ద రవన్న (షానిల్ గౌతమ్) సిటీనుంచి కరుణాజీ స్వామీజీ (రాజ్ బి శెట్టి)ని తీసుకొస్తాడు. నిజంగానే అశోక్‌కి దయ్యం ఆవహించిందా? దాన్ని కరుణాజీ వదిలించాడా? దయ్యం పట్టినట్టు చేసిన హంగామావల్ల ఊరంతా ఎలా ఇబ్బంది పడింది? అన్నదే కథ.



# పప్పీ షేమ్ అంటున్న రామ్



హీరో రామ్ పోతినేని నటిస్తున్న లేటెస్ట్ చిత్రం 'ఆంధ్ర కింగ్ తాలూకా'. టైటిల్ తోనే సాలిడ్ బజ్ క్రియేట్ చేసుకుంది. సినిమాను దర్శకుడు పి మహేష్‌బాబు డైరెక్ట్ చేస్తుండగా పూర్తి రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ఇక ఈ సినిమాలో రామ్ సరికొత్త గెటప్‌లో కనిపిస్తూ సందడి చేస్తున్నారు. అయితే, సినిమా నుంచి ఇప్పటికే రిలీజ్ అయిన ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకుల్లో సినిమాపై నమ్మకం పెంచుకుంది. ఇప్పుడు సినిమా నుంచి రెండో సింగిల్‌సాంగ్‌ను రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అయ్యారు. 'పప్పీ షేమ్' అంటూ సాగే పాట కాలేజీలో జరిగే టీజింగ్ నేపథ్యంలో సాగుతుంది. తాజాగా పాటకు సంబంధించిన ప్రోమోను మేకర్స్ రిలీజ్ చేశారు. ప్రోమోలో రామ్ ఫుల్ ఎనర్జిటిక్‌గా కనిపించడంతో అభిమానులు సినిమా కోసం ఆసక్తిగా చూస్తున్నారు. పప్పీ షేమ్ పాటను సెప్టెంబర్ 8న రిలీజ్ చేస్తున్నారు. సినిమాలో అందాల భామ భాగ్యశ్రీ బొర్సె హీరోయిన్‌గా నటిస్తుండగా ఉపేంద్ర మరో కీలక పాత్రలో నటిస్తున్నాడు. వివేక్-మెర్విన్ సంగీతం అందిస్తున్న సినిమాను నవంబర్ 28న గ్రాండ్ రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు.